17 సంవత్సరాలు
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 08 ఏప్రిల్ 2024 | పేజీలు 10



మూడు నెలలుగా అందని ఉపాధి కూలీల నగదు
ఉపాధి పనులు చేయించుకున్నారు...
నగదు చెల్లించడం మరిచారు
ఉపాధి పనుల వద్ద అమలు కాని వసతులు
పట్టించుకోని సంబంధిత అధికారులు

## ఉపాధి పనుల కూలీలను
# ఆదుకోండి సార్...

**దొరవారిసత్రం మేజర్ న్యూస్**

నిరుపేదల జీవన భృతి కోసం జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ఓ వరం. 2005 సెప్టెంబర్ మాసంలో భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రజల చేత నే ప్రజాభివృద్ధి పనులు చేయిస్తూ వారి జీవనానికి అవసర మైనభృతిని వారంలో ఒకసారి చెల్లించడం జరుగుతుంది. ఈ ఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజులు కుటుంబంలో అర్హులైన వారికి జాబ్ కార్డును కల్పించారు. నేడు క్రమేపి ఈ ఉపాధి హామీ పథకం పని దినాలతో పాటు, కూలీ నగదు కూడా దినసరి 300 రూపాయలు చెల్లించే విధంగా అవకాశం కల్పించారు. పనిచేసిన కూలీలకు వారంలో ఓ పర్యాయం వారు చేసిన పనిని బట్టి వారికి అందించాల్సిన నగదును బ్యాంకులో జమ చేయాలి. నిరుపేద కూలీలేందరో ఏ ఆర్థిక వనరులు లేక అవసరమైన ఆహారం సమకూర్చుకోలేక ఉపాధి హామీ కూలి నగదు తోనే పొట్ట పోసుకుంటున్నారు.

మిగతా 3 లో









పైసలిస్తే చాలు...

# దేవుని భూములు రిజిస్ట్రేషన్!

- కళ్ళు మూసుకున్న జిల్లా ఉన్నతాధికారులు
- అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం అంటూ బాధితులు ఆవేదన
- జిల్లా కలెక్టర్ చొరవ చూపాలంటున్న పాపినాయుని పల్లి గ్రామస్థులు

పైసలిస్తే చాలు ఏ భూమైనా అక్కడ రిజిస్ట్రేషన్ చేయబడుతుంది. ఇది మేజర్ న్యూస్ నేటి దినపత్రిక స్వతహాగా చెబుతున్న మాట కాదు. సాక్షాత్తు అక్కడి కొంతమంది డాక్యుమెంట్ రైటర్ లే సబ్ రిజిస్టర్ కి ఇవ్వనిదే ఏది చేయడంటూ చెబుతున్నారు.

**పాకాల, మేజర్‌న్యూస్**

మిగతా 7 లో

## గుట్టలు త్రవ్వి గుట్టుగా అమ్మేస్తున్నారు



2లో..

# తిరుపతిలో జనసేన ప్రచారజోరు

### ఆధ్యాత్మిక తిరుపతి నా లక్ష్యం ... ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు



టీ తాగుతూ తమ పార్టీ సింబల్‌ను చూపుతున్న అరణి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**ఎన్నికల సమీపిస్తున్న వేళ తిరుపతిలో జనసేన ప్రచార జోరుతో ఎమ్మెల్యే అభ్యర్థి ప్రజలతో మమేకమౌతూ ప్రచారాన్ని మమ్మల్ని చేశారు. ఇందులో భాగంగా ఆదివారం తెలుగుదేశం బిజేపీ బలపరుస్తున్న తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు ఇంటింటికి ప్రచారంకు తోడు వాకర్స్ తో కలిసి నడుస్తూ వారి సాధక బాధకాలు విన్నారు. ఉదయం 5.30 గంటలకు మున్సిపల్ పార్క్ లో నడక మొదలు పెట్టిన ఆరణి శ్రీనివాసులు వాకర్స్ తో కలిసి చాలా సేపు నడిచారు. యువకులు, మధ్యవయస్కులు, విశ్రాంత ఉద్యోగులుతో ముచ్చటించారు. వివిధ వర్గాల ప్రజలు ఆరణి శ్రీనివాసులు పట్ల ఎంతో ఆప్యాయత చూపించారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు చేసిన అన్యాయాన్ని పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ము న్సిపల్ పార్కులో వాకింగ్ ముగించుకుని సమీపంలోని టీ

మిగతా 2 లో

# జిల్లా గ్రీవెన్స్ కమిటీ విచారణతో నగదు

### వస్తువుల విడుదలకు సులభతరం
### కలెక్టరేట్‌తో ప్రతిరోజూ ఉ. 10 గంటలకు జిల్లా గ్రీవెన్స్ కమిటీ హాజరు
### కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్



**తిరుపతి,మేజర్‌న్యూస్:**సార్వత్రిక ఎన్నికల మోడల్ కోడ్ అమలు నేపథ్యంలో స్వాధీనం చే సుకున్న నగదు/వస్తువులను సులభంగా విడుదల చేసేందుకు జిల్లా స్థాయిలో ముగ్గురు సభ్యులతో కూడిన సీజర్స్ పరిష్కారం కొరకు జిల్లా గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సార్వత్రిక ఎన్నికలు 2024 మోడల్ కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో. జిల్లా వ్యాప్తంగా ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ బృందాల తనిఖీల

మిగతా 2 లో

# రైతు బజార్‌కు తీరిన ట్రాఫిక్ కష్టాలు





### ఎస్టేట్ ఆఫీసర్ చొరవ... ఏడి ఆదేశాలతో వినియోగదారులు రైతుల్లో ఆనందం
### కృతజ్ఞతలు తెలిపిన రైతులు వినియోగదారులు

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్**

స్థానిక రాయల చెరువు రోడ్ రైతు బజార్ లో గత ఆరు సంవత్సరాలుగా తీరని రైతు బజార్ ట్రాఫిక్ కష్టాలు రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ శిరువలం అయ్యప్ప చొరవ,ఏడి తుంగా సురేంద్రబాబు ఆదేశాలతో ఆదివారంతో తీరాయి. గతంలో రైతు బజార్ కు పనిచేసిన ఎంతోమంది ఎస్టేట్ ఆఫీసర్లు సాహసించి ఆ పని చేయలేక ట్రాఫిక్ సమస్యను పరిష్కరించలేక సతమతమయ్యారు. ఎన్నో పర్యాయాలు రైతు బజార్ సంఘం నేతలు రైతులు చివరికి వినియోగదారుల సైతం రైతు బజార్ బయట బైఠాయించి రైతు బజార్ ముందు అడ్డదిడ్డంగా రోడ్డుపైనే కూరగాయలు ఆకుకూరలు అమ్మడంతో రైతులు వినియోగదారులు ఎన్నో కష్టాలు పడటంతో పాటు ట్రాఫిక్ సమస్యను తొలగించాలని ఆందోళనలు ధర్నాలు నిరసనలు చేసిన విషయం అందరికీ విధితమే.

మిగతా 2 లో



## షార్ట్ సర్క్యూట్ తో మన్నెమాల హెర్మోను ప్రార్ధనా మందిరం దగ్ధం

వివరాలు 2 లో



మొదటిపేజీతరువాయి....

## జిల్లా గ్రీవెన్స్ కమిటీ విచారణతో నగదు

ద్వారా జప్తు చేయబడిన ప్రతి కేసును సీజర్స్ పరిష్కారం కొరకు ఏర్పాటు అయిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ సభ్యులు స్వయంగా పరిశీలించడం జరుగుతుంది. కలెక్టరేట్ లోని రూం నంబర్ 306, బ్లాక్ నందు ప్రతిరోజూ ఉదయం 10 గంటలకు డిజిసి కమిటీ సభ్యులు హాజరవుతారు. తగిన ఆధారాలతో వచ్చిన సీజర్స్ కు సంబంధించిన వారితో నేరుగా విచారించడం జరుగుతుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థితో గానీ, రాజకీయ పార్టీతో గానీ, ఎన్నికల ప్రచారంతో గానీ ఎలాంటి సంబంధం లేకుండా సీజ్ చేయబడి.. ఎఫ్.ఐ.ఆర్ చేయబడనటువంటి వాటిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం కమిటీ విచారిస్తుంది. సంబంధిత ఆధారాలను పరిశీలన, విచారణ, నిజ నిర్ధారణ అనంతరం సీజర్ చేయదగినది కాదని, స్వాధీనం చేసుకున్న నగదును సంబందిత వ్యక్తులకు విడుదల చేయడానికి కమిటీ తక్షణమే చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో సీజర్ అంశాల పరిష్కారం కొరకు జిల్లా గ్రీవెన్స్ కమిటీ సభ్యులు అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్/ నోడల్ ఆఫీసర్, ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్ కన్వీనర్ సెల్ ఫోన్ నంబర్: 9535724755, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి సెల్ నంబర్: 79933 13074, జిల్లా ఖజానా అధికారి, తిరుపతి. సాధారణ పౌరులు, వ్యాపారులు ఒకవేళ 50 వేలకు మించి నగదు తీసుకెళ్ళాల్సి వస్తే వాటికి సంబంధించిన సరైన ధ్రువ పత్రాలను తమ వెంట తీసుకెళ్లాలి అని తెలిపారు.

## కర్ణాటక మద్యం పట్టివేత

**రామకుప్పం,మేజర్‌న్యూస్**:రామకుప్పం మండలం పెద్దూరు పంచాయతీ ఆరిమానిపెంట గ్రామానికి చెందిన లోకేశ్ ను అరెస్టు చేసినట్లు ఎస్సై శివ కుమార్ తెలిపారు. శనివారం హనుమాన్ పెంట వద్ద తనిఖీలు చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యమం 358 టెట్రా పాకెట్ లను సుమారు 35000/- వేల రూపాయల విలువచేసే కర్ణాటక మద్యాన్ని మరియు ఒక ద్విచక్ర వాహనాన్ని సాధీనం చేసుకుని రిమాండ్ తరలించినట్లు ఆయన తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో మన్నెమాల హెర్మోను ప్రార్థనా మందిరం దగ్ధం

**చిట్టమూరు మేజర్ న్యూస్ :** చిట్టమూరు మండలం మన్నెమాల లోని హెర్మోను ప్రార్థనాలయం షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమై 2 లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు కథనం మేరకు ఆదివారం 11 గంటలకు ప్రార్థన ముగించుకుని వెళ్లిన వెంటనే మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఒకసారిగా దట్టమైన పొగ, మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కల వారు మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రార్థనాల యానికి చెందిన చాపలు, మైక్ సెట్,30 కుర్చీలు,టేబుల్లు, ఫ్యాన్లు మంటల్లో పూర్తిగా కాలి, దగ్ధమైనట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని స్థానిక వీఆర్వో వెంకటేశ్వర్లు పరిశీలించి,తహసిల్దార్ కు నివేదిక సమర్పించినట్లు చెప్పారు.న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



## దివి పాలెం గాంధీనగర్‌లో వైఎస్ఆర్ సీపీ ఎన్నికల ప్రచారం



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరు రూరల్ మండలం లోని దివి పాలెం. మరియు గాంధీనగర్ ప్రాంతాల్లో గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి మురళీధర్. తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి శ్రీమద్దుల గురుమూర్తి విస్తృతంగా ఎన్నికల ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా మేరిగా మురళీధర్ మాట్లాడుతూ మన రాష్ట్రం బాగుపడాలన్న పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందాల అన్న మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్య మంత్రిగా చేసేందుకు మన వైయస్సార్ సిపి పార్టీ గుర్తు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించ వలసిందిగా ప్రజలను అభ్యర్థించారు .రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి.గూడూరు నియోజకవర్గ పరిశీలకులు రామచంద్రారెడ్డి రూరల్ మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మల్లు విజయ్ కుమార్ రెడ్డి. రాష్ట్ర వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు విజయ మోహన్ రెడ్డి. మండలం పరిషత్ అధ్యక్షుడు బుధూరు గురవయ్య. కొండూరు సునీల్ రెడ్డి. విద్యాసాగర్ .వైసిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పూజారి దంపతులకు ఉగాది సత్కారం



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** ప్రగతి సేవా సంస్థ గూడూరు ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం ఆదివారంశ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానం లోముగ్గురు పూజారి దంపతులకు "ఉగాది సత్కారం నిర్వహించారు. శివ కుమార్ శర్మ, ధరణిజ దంపతులు. వెల్లటూరు సుదర్శన్ రావు, చంద్రిక దంపతులు .కూరపాటి కృష్ణ ప్ర సాద్ శర్మ, మధుస్మిత దంపతులు. మహిళా మండలి సెక్రెటరీ స్నేహలత రెడ్డి ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు విష్ణు వం దన జమునమ్మ ,అనిత . చేతుల మీదుగా "ఘన సత్కా రం" చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్ర శేఖర్ ,సెక్రెటరీ చంద్రశేఖర్,ట్రెజరర్ కాటూరు శ్రీనివాసు లు,గుడి పూజారి భాస్కర్ స్వామి,కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు,పి.డి. కరి ముల్లా, ప్రభాకర్, ఐ. టి.ఐ ప్రభాకర్ రెడ్డి, మామదూరు రాధయ్యా,,మెడనూరు సురేష్ రెడ్డి, ఉదయ్ శేఖర్ రెడ్డి,వాచ్ షాప్ రాము, కుమార్ నాయుడు,శివకుమార్ రెడ్డి(శివాని స్టడీ సర్కిల్) ,కోట వెంకటేశ్వర్లు,ఆక్వా రమేష్,పిల్లిల శీను,పోతిరెడ్డి పెంచలయ్య, సంచి మునిప్రసాద్,వెంకటేశ్వర్లు,వాకాటి శీను, నారాయణ, నాగరాజు,కృష్ణా రెడ్డి, పాల్గొన్నారు.

## ఆస్టర్ లో మెగా హెల్త్ క్యాంప్




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. స్థానిక రేణిగుంట రోడ్డు లోని హాస్టల్ నారాయణ హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సునందకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల భాద్యత వహించి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. కొత్త జబ్బులపై ప్రజలు అవగాహన కలిగి ఉండి, జాగ్రత్తలు పాటించాలన్నారు. మరో డైరెక్టర్ డాక్టర్ ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ అందరు ఆరోగ్య పరిస్థితుల గురించి క్రమం తప్పకుండా తెలుసుకోవడం వలన తొందరగా వ్యాధి నుంచి కోలు కోవచ్చని తెలిపారు. జనరల్ ఫిజిషన్ డాక్టర్ పి ఎస్ నా యుడు మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడానికి అవ సంమైన అన్ని రకాల సౌకర్యాలు ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్త్రీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్ సృజన మాట్లాడుతూ నిత్య వ్యాయామాల పైన శ్రద్ధ వహించడం వలన ఆరోగ్యమైన జీవితాన్ని గడపగలరు తెలిపారు. ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు సేవలు అందించడంలో ఆస్టర్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అత్యంత అధునాతమైన పరిక రాలతో ప్రపంచ దేశాలలో మెరుగైన వైద్య సేవలను ఆస్టర్ అందిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ అవకా శాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పలువురు రోగులకు ఉచితంగా వైద్య సేవలు మందులు పంపిణీ చేశారు.

## 11 మసీదుల్లో 5 వేల మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు

**చంద్రగిరి, మేజర్ న్యూస్**

పవిత్ర రంజాన్ మాస ంలో ఉపవాస దీక్షలతో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో ఉన్న మసీదుల్లో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరు లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మో హిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మో హిత్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు. అనంతరం ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఫలహారాన్ని అందించి రోజ విడిపిం చారు. అంతకుముందు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని షాల్, టోపీతో ముస్లిం మత పెద్దలు సత్కరించారు. రాష్ట్రంలో హిందూ ముస్లింలు భాయి భాయిగా కొనసాగుతున్నట్లు తెలిపారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం జగనన్నను, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆదరించి ఆశీర్వదించాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు. ఈ ఇఫ్తార్ విందు మండలంలోని 11 మసీదుల్లో ఏర్పాటు చేశారు. ముస్లిం మత పెద్దలు, మండల జేసీఎస్ కన్వీనర్ కదీర్ అహ్మద్, షాదిక్ అలీఖాన్, షాబాద్ ఖాన్, డివిజన్ అధ్యక్షులు అక్బర్ ఖాన్, ఇర్షాద్, బావాజీ, షాజహాన్, వైఎస్సార్సీపీ నాయకులు కొండారెడ్డి, రవి రెడ్డి, సర్పంచ్ భూపాల్, మనోహర, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## రైతు బజార్ కు తీరిన ట్రాఫిక్ కష్టాలు

ఈ నేపథ్యంలో గత ఐదు నెలల క్రితం రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన అయ్యప్ప రైతు బజార్ లోపల బయట ఎన్నో సమస్యలు తలెత్తాయి. వీటినన్నిటిని అంచలంచెలుగా పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నాడు. రైతు బజార్ బయట ఉన్న ట్రాఫిక్ కష్టాలను అందరి సహకారంతో తీర్చాడు. లోపల ఇంకా కొన్ని సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. అయితే వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు తను వంతు కృషి చేస్తున్నాడు. అయితే రైతు బజార్ లోని ఒకరి ఇద్దరు షాపు యజమానులు అడుగడుగునా అడ్డుపడుతున్న వారిని కూడా లెక్కచేయకుండా రైతు బజార్ అభివృద్ధి లక్ష్యంగా అంతేకాకుండా ఒకపక్క రైతులకు మరోపక్క వినియోగదారులకు ఆయన ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు సూచనలు అందజేస్తున్నారు. ఇలాంటి వ్యక్తి ఎస్టేట్ ఆఫీసర్గా రావడం ఎంతో సంతోషంగా ఉందని రైతులు వినియోగదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతు బజార్ నియమ నిబంధనల ప్రకారం రైతు బజార్ లోని షాపు యజమానులు నడుచుకోవాలని లేనిపక్షంలో తగు చర్యలు తీసుకొని జెసికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు నిబంధనలను అతిక్రమించిన ఒకరి ఇద్దరు షాపు యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని అయితే వారి ప్రవర్తనను కొద్దిరోజుల వరకు చూసి తగు చర్యలు తీసుకుంటానని చెప్పడం ఆయనలో ఉన్న మానవత్వానికి నిదర్శనం అని చెప్పవచ్చు.

**రైతు బజార్ ను అభివృద్ధిలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతా**



స్థానిక రాయల్ చెరువు రోడ్డు లోని రైతు బజార్ అభివృద్ధి పథంలో నడిపి నంబర్ వన్ గా తీర్చిదిద్దుతా. రైతు బజార్లో లోపల బయట ఎన్నో సమస్యలతో సతమతమయ్యేది. వాటినన్నిటిని దృష్టిలో పెట్టుకొని దశలవారీగా ఏడి సురేంద్రబాబు సహకారం సూచనలతో త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నాను. సమస్యలు లేని రైతుబజారుగా అందరు సహకారంతో తీర్చిదిద్దుతా. ప్రధానంగా రైతు బజార్ బయట ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడం ఆనందంగా ఉంది. అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా.

**– శిరివలం అయ్యప్ప, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్, తిరుపతి.**

## గుట్టల త్రవ్వి,, గుట్టగా అమ్మేస్తున్నారు

**కార్వేటినగరం మేజర్ న్యూస్...** దోచుకోవడానికి కాదేది అనర్థం. దోచుకున్న వారికి దోచునంత అన్న చందంల సాగుతోంది. మట్టి మాఫియా దోపిడి కోడ్ అమలులో ఉండడం . సెలవు రోజుల్లో కావడానికి ఆసరాగా తీసుకున్న దళారులు ఇచ్చేతగా ఇచ్చేదగా గుట్టను త్రవ్వి మట్టి తమిళనాడు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆదివారం సెలవు కావడంతో శనివారం అర్ధరాత్రి నుంచి మండలంలోని కనికాపురం గ్రామం సమీపంలో గుట్టను జేసిబి తో 20 ట్రాక్టర్ల ద్వారా వాటిని తమిళనాడు తరలిస్తున్నారు. ఎవరు పట్టించుకోవటం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. మండలంలోని పరిసర ప్రాంతాల్లో కూడా అక్రమంగా మట్టి తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజల ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారి స్పందించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు

## తిరుపతిలో జనసేన ప్రచారజోరు

ఎందుకు వద్ద అందరితో కలిసి జనసేన ఎన్నికల గుర్తైనా గాజు గ్లాసుతో ఆరణి శ్రీనివాసులు టీ తాగారు. అనంతరం దివ్యారామంలో వాకర్స్ తో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఆరణి మాట్లాడుతూ తిరుపతిని ఆధ్యా త్మిక లక్ష్యంగా అభివృద్ధి చేస్తానని, అందుకు అను గుణంగా రానున్న ఎన్నికలలో తనకు అండగా నిలవాలని పేరు పేరునా పలకరిస్తూ తనను గెలిపి ంచాలని వాకర్స్ ను ఆయన కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఉదయం కనీసం అరగంట పాటు వ్యాయామాన్ని చేసి ఆరోగ్యాన్ని కాపడుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం కపిలతీర్థం రోడ్డులోని రామకృష్ణ మిషన్ లో ధ్యానం చేస్తున్న వారితో కలిసి ఆరణి ధ్యాన్యం చేశారు. వచ్చే ఎన్నికల్లో తిరుపతిని అరా చకాలకు నిలయంగా మార్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి తగిన బుద్ధి చెప్పి కూటమి అభ్యర్థి అయిన తనను గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నైనర్ మహేష్ యాదవ్, సింగంశెట్టి సుబ్బరామయ్య, సత్తు మధుసూదన్ యాదవ్, మధు, ఆర్పి శ్రీనివాసులు, జగన్నాథం,పగడాల మురళి, వెంకీ టిడిపి జన సేన నాయకులు పాల్గొన్నారు.



## అన్నదానం ద



అన్నదానం చేస్తున్న దృశ్యం

**తిరుపతి రవాణా, మేజర్‌న్యూస్:** శ్రీవారి భక్తులకు రుయాస్పత్రి రోగులకు ఆదివారం అఖిలభారత యువజన యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా పేదలకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు పలు సేవా కార్యక్రమాల ద్వారా పేదలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్ సేన శ్రేయోభిలాషులు వినోద్, కోటేశ్వర్ రెడ్డి నరేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాంబట్లపల్లిలో గడ్డివాము దగ్ధం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం రాంబట్లపల్లి గ్రామానికి చెందిన వెంకటరత్నం, ఈశ్వర్ పది ఎకరాలలో వరి సాగు చేశారు. దానికి సంబంధించిన గడ్డి ని మరియు మరో 10 ఎకరాలు లోని గడ్డిని కొనుగోలు చేసి ఇంటి వద్ద నిలువ చేశారు. శనివారం మధ్యాహ్నం ప్రమాదవశాతం గడ్డివాము దగ్ధం కావడంతో మంటలు చెలరేగాయి. గ్రామస్తులు అదుపు చేయడానికి ప్రయత్నించిన వాళ్ళ వల్ల కాకపోవడంతో శ్రీకాళహస్తి నుంచి ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను ఆర్పారు. చుట్టుపక్కల మంటలు చెలరేకుండా గ్రామస్తులు, ఫైర్ ఇంజన్లు సిబ్బంది కృషి చేశారు. ఈలోపు గడ్డివాములు పూర్తిగా దగ్ధమైనాయి. సుమారు 1500 గడ్డిమోపులు దగ్ధమైనట్లు రైతుల తెలుపుతున్నారు.దీని విలువ 1,20,000 ఉంటుందని రైతులు వాపోయారు. రెవెన్యూ అధికారులు, ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.



కాలిపోయిన గడ్డివాము

## చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్ రూ.4000 అందిస్తాం

### తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్



ప్రచారంలో పాల్గొన్న డా.థామస్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినట్లే ప్రతి ఒక్కరికి నాలుగు వేల రూపాయలు ఫంక్షన్ అందిస్తామని గంగాధర్ నెల్లూరు నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. కార్వేటి నగరం మండలం పాదిరి కుప్పం పంచాయతీలో బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారంటీ, సూపర్ సెక్స్ పథకాలపై అవగాహన కార్యక్రమం కరపత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైంజ్ మంత్రి నారాయణస్వామి సొంత గ్రామంలో తెలుగుదేశం పార్టీకి ఘన స్వాగతం పలకడం విశేషం. ఎంపీ అభ్యర్థి ప్రసాద్ రావు తనయుడు రాజు స్వాగతం పలికారు. అనంతరం అభ్యర్థి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకే అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో రాజధాని ఏర్పడుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, రైతులకు ఏడాదికి 20000 రూపాయలు ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య తీరుస్తామన్నారు. రాను ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ బాధ్యులు బాధ్యులు యుగంధర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, లోకనాథ్ రెడ్డి మాజీ ఎంపీపీ ఇందిరా, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయక్ దామోదరం, గుండయ్య, నిధి, చంగల్ రాయలు, మురళి, రాష్ట్ర రైతు కార్యవర్గ కార్యదర్శి జనార్ధన్ రాజు, చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు నాగేశ్వరరాజు, వెంకట ముని, ఆరు మండలాలు చెందిన తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త మృతికి ఎమ్మెల్సీ భార్య పరామర్శ



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**రామకుప్పం, మేజర్‌న్యూస్:** రామకుప్పం మండలం ఉనిసిగానిపల్లి పంచాయతీ వైసీపీ సీనియర్ నాయకుడు, జౌకు పల్లి వార్డు మెంబర్ కుమార్ భార్య శారద మరణించారు. ఆ కుటుంబాన్ని కుప్పం ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గమ్మ పరామర్శించారు. ఆమె మృతదేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్సీ భార్య తెలియజేసారు

## తెలుగుదేశం పార్టీని ఆదరించండి

### ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 7,8,9 వ వార్డులలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ - జనసేన - బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి ఇంటింటి ప్రచారానికి 7,8,9 వ వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. అదేవిదంగా నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ మిన్నల్ రవి,కాసారం రమేష్, సుబ్బయ్య, సుప్రజ,గురు దశరదన్ గోవింద్, కుమార్, శాంతి, ప్రకాష్,కుమారి,సుబ్రహ్మణ్యం, సుధాకర్, మణి, సుబ్రహ్మణ్యం నాయుడు,కరీం, రామచంద్రయ్య,లేకనాధం, శోభన్, బత్తి నాయుడు, గురుమూర్తి నాయుడు, శివారెడ్డి,వరుణ్, చంద్ర, అంకయ్య,శైలజ,మస్తాన్, సురేష్,సుజాత, చంద్రకళ, దుర్గ,దినేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.

### శ్రీవారిని దర్శించుకున్న

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి



**తిరుమల మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి ఆదివారం ఉద యం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు .స్వామివారి దర్శనానంతరం రం గనాయకుల మండపంలో వేదప ండితులు వేదాశీర్వచనం అం దించారు.అనంతరం శ్రీవారి తీర్థప్ర సాదాలను ఈవో ఎవి.ధర్మా రెడ్డి అందజేశారు.ఈ కార్యక్ర మంలో ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన సదస్సు



ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తున్న డా. యుగంధర్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గం పలమనేరు పట్టణంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించారు. పలమనేరు పట్టణంలోని సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యులు యుగంధర్, తరంగిణి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యంపై ఉచిత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు పాల్గొని వైద్యంపై సూచనలు సలహాలు అందుకున్నారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు యుగంధర్ మరియు కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు మానవ శరీరంలో ఉండే అంతర్గత భాగాలైన గుండె, ఊపిరితి త్తులు ,సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, తదితర ఆరోగ్యానికి సంబంధించిన వైద్య పరమైన అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు యుగంధర్, కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మహమూద్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## స్మశాన ఆక్రమణ తొలగించాలని డ్యూటీ కి వినతి

**కార్వేటినగరం ( మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం టీకేయంపేట పంచాయతీ దళితవాడలో సర్వే నంబర్ 93 లో స్మశానాన్ని రైతు ఆక్రమించారని, ఆక్రమణ తొలగించాలని డిప్యూటీ తాసిల్దారు లీలావతి కి మాజీ సర్పంచ్ గోవింద్ స్వామి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్మశాన ఆక్రమణ పై కలెక్టర్కు వినతి పత్రాలు చేసామని స్పందించి ఆక్రమణ తొలగించాలని ఆయన తెలిపారు. వెంటనే జిల్లా సర్వేలు సంబంధిత భూమి సర్వే నిర్వహించి ఆ క్రమం తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆలయ ధర్మకర్తగా రాధాకృష్ణారెడ్డి



రాజీనామాను అందచేస్తున్న దృశ్యం

**వెదురుకుప్పం,మేజర్‌న్యూస్:** చవట గుంట మహాభారతం ఆలయ ధర్మకర్తగా పేట రాధాకృష్ణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గతంలో ఆలయ ధర్మకర్తగా ఉన్న బండి ఉమాపతి రెడ్డి వ్యక్తిగత కారణాలతో ఆలయ ధర్మకర్త పదవి నుండి వైతొలగారు. దీంతో మహాభారతానికి సంబంధించిన గ్రామ పెద్దలు వెదురుకుప్పం గ్రామానికి చెందిన పేట రాధాకృ ష్ణారెడ్డిని ధర్మకర్తగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయానికి సంబంధించిన లెక్కలను చూపించి ఆయనకు బాధ్యతలను అప్పగించారు. అదేవిధంగా ఆలయ చైర్మన్ గా కొనసా గుతున్న హరినాధ రెడ్డి చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. త్వరలో కొత్త చైర్మన్‌ను ఎన్నుకోనున్నట్లు ధర్మకర్త తెలియజేశారు.

రాజీనామా పత్రాన్ని

# ఉపాధి పనుల కూలీలను ఆదుకోండి సార్



కానీ నేడు ఈ ఉపాధి హామీ కూలీ నగదు చెల్లింపులు అధికారులు అర్ధాంతరంగా ఆపేశారు. దొరవారిసత్రం మండలంలో 22 గ్రామపంచాయతీల్లో సుమారు 5000 మంది కూలీలు 70 రోజులుగా ఉపాధి కూలీలు పనిచేసిన వారికి అందాల్సిన నగదు నేటి వరకు చెల్లించకపోవడం నిరుపేద బ్రతుకులకు కష్టదాయకంగా మారింది. వారమంతా పనిచేసి ఆశగా కోసం ఎదురుచూసిన నిరుపేదల కూలీల బతుకుల్లో నిస్సహాయత చోటుచేసుకుంది. చేసిన కూలీలందరికీ సుమారు 19 లక్షల రూపాయల వరకు చెల్లించాల్సి ఉండగా నేటి వరకు ఒక్క రూపాయి కూడా వారి బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్చి మాసం వరకు దినసరి కూలీ 271 రూపాయి కాగా, ఏప్రిల్ వేసవి నుండి 300 రూపాయలు చెల్లించాలని ఆదేశించింది. అంటే ఆరు రోజులకు గాను 1800 వందలు కాగా నెలకు 7200 రూపాయల లోపు అందుకునే అవకాశం ఉంది. అయితే మండలంలోని ఉపాధి కూలీలకు 9 వారాలుగా ఒక్క రూపాయి కూడా వాళ్ళ బ్యాంకు ఖాతాలో జమ చేయలేదు. దీనికి కారణం మండల స్థాయి అధికారులా, జిల్లా నుండి నిధులు విడుదల కాకపోవడమా అనేచర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఉపాధి హామీ పథకం నిధులు పనులు చేసిన కూలీలకు సజావుగా అందడం లేదని విమర్శలు కూడా ఉన్నాయి. నిరుపేదలు నిద్ర లేచింది అదునుగా కూలికి వెళ్లి పనులు పూర్తి చేస్తున్నారు. నేటి వరకు ఎందుకు నిధులు విడుదల చేయలేదని ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా వేసవి తీవ్రత అత్యధికంగా ఉన్న కూలీలకు పనుల వద్ద కల్పించాల్సిన వసతి సౌకర్యాలు కల్పించడం లేదు. పనిచేసే ప్రాంతంలో నీడనిచ్చే సౌకర్యం, అవసరమైన మంచినీటి ఏర్పాటు, మజ్జిగ, ప్రాథమిక చికిత్స వంటి సౌకర్యాలు ఏ గ్రామపంచాయతీలో కనిపించడం లేదు. వీటి కోసం విడుదలైన నిధులు ఏం చేస్తున్నారో తెలియడం లేదు. పనులు పరిశీలించే ఏపీవో, ఎంపీడీవో, కార్యదర్శుల పర్యవేక్షణ అనిపించడం లేదు. నేటి వరకు చేసిన కూలీ నగదు జమ కాకపోవడంతో జీవనోపాధికి అవసరమైన సరుకులు కొనుగోలుకు అప్పులు చేసి పప్పు తినాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. అధికారులకు మాపై నిర్లక్ష్యమేలా, ఉపాధి హామీ పథకంపై చిన్న చూపేలా అనే మనోభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా గాంధీజీ పేరు మీద అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకంలో నిబంధనల మేరకు నిధులు విడుదల అయ్యేలా, సకాలంలో చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకొని నిరుపేద కూలీల బతుకుల్లో వెలుగులు నింపాలని మండలంలో అర్హులైన కూలీలందరూ సంబంధిత అధికారులకు మొర పెడుతున్నారు. జిల్లా అధికారులు పరిస్థితిని పరిశీలించి వారికి అందాల్సిన కూలీల నగదు వారి ఖాతాల్లో జమ చేసి, వేసవి తీవ్రతతో వడదెబ్బకు గురై ప్రమాద పరిస్థితులు సంభవించకుండా అవసరమైన వస్తు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని కూలీలుకోరుతున్నారు.

## నేడు సోమలలో మంత్రి పెద్దిరెడ్డి పర్యటన



**సోమల,మేజర్‌న్యూస్:** రాష్ట్ర మంత్రి,వైఎస్సార్ సీపీ ని యోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సో మవారం మండలంలో పర్యట స్తారని పార్టీ మండల అద్య క్షుడు గంగాధరం రాయల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.పర్యటనలో భాగంగా మండలంలోని 15 పంచాయతీల పరిధీలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీని యర్ జూనియర్ నాయకులు,కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తారన్నారు.ఉదయం 8 గం ట లకు 81 చిన్న ఉప్పరపల్లె క్రాస్,8:45 కి అన్నె మ్మగారిపల్లె పంచాయతీ చింపిరెడ్డిపల్లె,9:30 పే టూరు,10 గంటలకు పెద్ద ఉప్పరపల్లె పసల మంద ,10:30ఆవులపల్లె పంచాయతీ రాం పల్లె,11:30 నంజంపేట సంతగేటు,12:00 గం టలకు పొదల గుంటపల్లె, మద్యాహ్నం 12:30 ఎస్.నడింపల్లి పంచాయతీ కరకమంద బస్ స్టాఫ్ ,1:15 కి ఇరికిపెంట,1:45 కి సోమల మండల కేంద్రంలోని డాక్టర్ వెంకటేశ్వరరావు కోళ్ల ఫాం, 2:45 కి నెల్లిమంద బస్ స్టాప్,3:30 తమ్మినా యనిపల్లె పంచాయతీ హరిజనవాడ, సాయంత్రం 4:15 కి కందూరు బస్ స్టాఫ్ సర్కిల్ 5: 00 గం టలకి కామిరెడ్డిగారిపల్లె పంచాయతీ ఇడదల వా రిపల్లె, 5:30 కి వల్లిగట్ల పంచాయతీ నగిరిండ్లలో జరిగే సభలలో పాల్గొని కార్యకర్తలతో సమావేశం అవుతారని వెల్లడించారు

## సీఎంను కలిసిన పాలూరు మహేందర్ రెడ్డి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** పెళ్ళకూరు మండలంలోని జీలపాటూరు గ్రామపంచాయతీకి చెందిన వైయస్సార్సీపి రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి పాలూరు మహేందర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి సమక్షంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డికి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గంలో ముచ్చటగా మూడోసారి వైసీపీ జెండాను రెపరెపలాడించే విధంగా నా వంతు కృషి చేస్తానని సీఎం జగన్మోహన్ రెడ్డికి గట్టి హామీ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గంలో పలు రాజకీయ విశేషాలను వారితో చర్చించారు.



సీఎంకు పుష్పగుచ్చాన్ని అందచేస్తున్న దృశ్యం

# ఇంటీరియం స్ట్రాంగ్ రూం సెంటర్ల ముందస్తు ఏర్పాట్ల పరిశీలన

### కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్



అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎం లను భద్ర పరచు ఇంటీరియం స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను సంబంధిత ఈ ఆర్ ఓలతో కలిసి కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆదివారం మధ్యాహ్నం ముందుగా కలెక్టర్ తిరుపతి ఈఆర్ఓ అదితి సింగ్ తో కలిసి స్థానిక ఎస్వీ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నందు ఏర్పాటు చేసిన ఈవిఎం లను భద్రపరచు ఇంటీరియం స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించిన అనంతరం స్థానిక శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వ విద్యాలయం ప్రాంగణంలో చంద్రగిరి నియోజకవర్గం సంబంధించిన లోక్ సభ, శాసన సభ కు సంబంధించిన ఈవిఎం లను భద్రపరచు ఇంటీరియం స్ట్రాంగ్ రూం గదులను మరియు ముందస్తు ఏర్పాట్లను, అదే ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ల ప్రాంతాన్ని కలెక్టర్ సంబంధిత ఈఆర్ఓ నిషాంత్ రెడ్డి తో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర జీవనం సమాజానికి మార్గదర్శకం : డాక్టర్ శ్రీహరి




కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కాలుష్య నివారణతో పాటు ప్రకృతి పరిరక్షిస్తూ ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను అలవర్చుకుని ఆరోగ్యకరమైన జీవితం సాగించినప్పుడే సమాజానికి శ్రేయస్కారంగా ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యు. శ్రీహరి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయంలో వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ ఈ సంవత్సరం నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదంతో మనందరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న కాలుష్యంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని, స్వచ్ఛమైన గాలిని కూడా పెంచుకునే హక్కు ను కోల్పోతున్నామన్నారు. దీని ద్వారా ఇండోర్, ఔట్ డోర్ వాయు కాలుష్యం వలన ప్రతి ఒక్కరికి ప్రాణామనకు ముప్పు ఏర్పడుతుందన్నారు. అంతేకాక మనం తినే ఆహారం, నీరు కలుషితం అవుతున్నాయని అందువల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్య సేవలను అందుకుని సురక్షితమైన నీరు గాలి పోషకాహారం స్వేచ్ఛను పొందే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా టీకాలు అధికారిణి డాక్టర్ శాంత కుమారి, ప్రసూతి ఆస్పత్రి సూపర్డెంట్ పార్థసారధి రెడ్డి, డిపిఎంయు అధికారి డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూపకుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి బాబు నెహ్రూ రెడ్డి, వైద్యాధికారులు, సిబ్బంది, రుయా నర్సింగ్ విద్యార్థులు, ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులుగా గరికపాటి చంద్రశేఖర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడుగా గరికపాటి చంద్రశేఖర్ బాబు, పట్టణ సెక్రటరీగా పుట్టం రాజాను నియమిస్తూ నియామక పత్రాలను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి,పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు,బోర్డు మెంబర్ కంఠ ఉదయ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టివేలు జయగోపాల్, ఉత్తరాజి శరవణ కుమార్, మాజీ కౌన్సిలర్ నాగరాజు, సెన్నిరు కుప్పం శేఖర్, వెంకటేష్ బాబు, కొట్టే నరేష్, చింతామణి పాండు,అస్లాం, సాగీరాభి, షర్మిల ఠాగూర్, అమర్,పుడి రవి, సత్య, కార్తికేయన్, వేదగిరి పత్తి తదితరులు పాల్గొన్నారు.



ధృవీకరణ పత్రాన్ని అందచేస్తున్న ఎమ్మెల్యే

## రాష్ట్ర అభివృద్ధి కోసం తెదేపాను గెలిపిద్దాం



ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

**రామకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పేద బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కూటమి అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ అంజనేయ రెడ్డి, ఏ ఎం సీ మాజీ వైస్ చైర్మన్ సీతాపతి కోరారు. శని వారం మండల కేంద్రమైన రామకుప్పంలోని పట్టణంలోని రెడ్డి వీధి మరియు శివాజీ నగర్ కాలనీ వీధుల్లో నిర్వహించిన శంఖారావం కార్యక్రమంలో సూపర్ సిక్స్ పథకాలు ప్ర జలకు వివరించారు. వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంక్షేమ పథకాలు అరకొరగా అందుతున్నాయని రాష్ట్రంలో వైసీపీ చీకటి పాలనలో ఆరాచకాలు, దౌర్జన్యాలు పెరిగిపోయి అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కరువైందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంతో జరగాలన్న, సంక్షేమ పథకాల ద్వారా అర్హుల ందరికీ అందాలన్న టీడీపీ కూటమి.ప్రభుత్వానికే సాధ్యమ న్నారు. కుప్పం నియోజకవర్గం లో చంద్రబాబు అనూహ్యమైన అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ప్రజలు అందరూ టీడిపిని ఆదరించి చంద్రబాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సలాం సాబ్, డాక్టర్ సాగర్ రెడ్డి, దయ, మణి, సుబ్రి, మంజునాథ్, సతీష్, అవినాష్ రెడ్డి, ఆదిల్, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చికాపలంలో కృపాలక్ష్మి ప్రచారం జోరు



ప్రచారంలో పాల్గొన్న కృపాలక్ష్మి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మి ఆదివారం మండలంలోని పచ్చికాపలంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సంక్షేమ ఫలాలను అందించే ముఖ్యమంత్రిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని ఆమె కోరారు. కృపాలక్ష్మికి ఎన్నికల ప్రచారంలో మంచి ఆదరణ లభించింది. ఎన్నికల ప్రచారంలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, జడ్పిటిసి సభ్యులు చెలం పాళ్యం సుకుమార్ ,గృహసారథుల కన్వీనర్ బట్టే సుబ్రమణ్యం, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి, బ్రాహ్మ ణపల్లి సచివాలయం కన్వీనర్ వెంకటేష్, వైసిపి నాయకులు గురువారెడ్డి, వెంకటేష్, జగదీష్, నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన కుమార్ నాయుడు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం, వాంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు కుమార్ నాయుడు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరడం జరిగింది, వారికి బొజ్జల సుధీర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ మండల నాయకులు సాధారంగా తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.



కుమార్ నాయుడును పార్టీలోకి ఆహ్వానిస్తున్న బొజ్జల

# ఉగాది పండుగ సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** తెలుగు కొత్త సంవత్సరం ప్రారంభం ను పురస్కరించుకుని ఆదివారం నాడు మండలంలోని బిగ్గిపల్లి గ్రామం లో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో యుగాది పండుగ విశిష్టత త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. త్రిమత ఏకైక గురువు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసు కొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుంది. అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అలాగే "తెలుగు నూతన సంవత్సర యుగాది పండుగ రహస్యంను గ్రామస్తులకు తెలి యజేశారు. యు(ఉ)గాది అంటే యుగానికి ఆది అని, దే వుని చేత ఆదివారం సృష్టి ఏర్పడింది కాబట్టి మొట్ట మొదటి పండుగ (ఉ)యుగాది అని తెలిపారు. పూర్వం యుగాది రోజు ఆరు గుణాలకు ప్రతీకగా షడ్రుచుల ప్రసాదం ను తయారుచేసి దైవం ముందర ఉంచి మాలోని ఆరు ఆరు గుణముల మాయను తీసివేసి మోక్షానికి దగ్గర చేయమని ప్రార్థించేవారు. తర్వాత భక్తితో ఉగాది ప్రసాదం ను స్వీకరించేవారు. అంత వరకు ఉపవాసం ఉండే వారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ అధ్యక్షులు, సభ్యులూ కృష్ణ, నాగరాజు, కృష్ణన్న, చందు, వెంకటలక్ష్మి, శివకృష్ణ, చిన్నక్క, పూజ, పురుషోత్తం పాల్గొనడం జరిగినది.

# మదన్నతోనే నియోజకవర్గ అభివృద్ధి

**: ఎమ్మెల్సీ సిపాయి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రాజెక్టు వీధి( 33 వార్డు) నందు రష్ అధినేత తిరుపతి చిత్తూరు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. మదన్నను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుదామని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాజ్య స్థాపనే ప్రభుత్వ ధ్యేయమని జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఇప్పటికే 90 శాతం పూర్తి చేశారన్నారు. పాదయాత్రలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామిల మేరకు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అమ్మ ఒడి, జగనన్న చేయుత, డ్వాక్రా రుణాల మాఫీ, ఇండ్ల పట్టాల పంపిణీ మొదలగు సంక్షేమ పథకాలను పూర్తి చేసిన జగనన్నను మరోసారి సీఎంగా, రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిన మదన్నను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని ఈ సందర్భంగా ఆయన కోరారు. రత్నం రెడ్డి, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, స్వామి రెడ్డి భరత్ కుమార్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, జీవికే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లాక్రోస్ జాతీయ పోటీల్లో గోపికకు ద్వితీయ స్థానం



**లాక్రోస్ జాతీయ పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన గోపికను అసోసియేషన్ ప్రతినిధులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల ఆగ్రాలో నిర్వహించిన జాతీయ లాక్రోస్ పోటీలలో రాష్ట్రం తరఫున తిరుపతి మాధవ నగర్ కు చెందిన చింతమాను గోపిక ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. సందర్భంగా తిరుపతిలోని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆదివారం జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన గోపికను ఆ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుమ్మరోళ్ల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొన్న రవి కుమార్ మాట్లాడుతూ లాక్రోస్ పోటీలలో తిరుపతికి చెందిన గోపిక జాతీయస్థాయిలో ద్వితీయ స్థానాన్ని దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని ఆయన కోరారు. కుమ్మర ముద్దుబిడ్డ అయినా గోపికకు అసోసియేషన్ మరింత అండగా ఉంటుందని చెప్పారు. అంతర్జాతీయ లాక్రోస్ పోటీల్లో పాల్గొనేందుకు గోపికాకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పెట్లూరి నరసయ్య, కొమర్ల గురుస్వామి, రెడ్డప్ప, తిరుపతి జిల్లా అధ్యక్షులు ధరణికోట లక్ష్మయ్య, చంద్రబాబు, నరేంద్ర పాల్గొన్నారు.

# చంద్రగిరిలో గెలిచి జగనన్నకు కానుకగా ఇద్దాం

**– రణధీరపురంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** "చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించి జననేత జగనన్నకు కానుకగా ఇద్దామని.. ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా అందరికంటే ముందుగా వచ్చి అండగా నిలబడే చెవిరెడ్డి కుటుంబానికి జనం అండగా నిలబడతారు అన్న నమ్మకముంది.. చంద్రగిరి ప్రజలు తమ కుటుంబానికి అధికారం ఇచ్చిన తర్వాత ప్రజలకు మంచి చేయడమే తప్ప చెడు చేయడం తమకు తెలియదన్నారు.. గత ఐదేళ్లుగా అలాగే ఎవ్వరికి ఏ కష్టం రానీయకుండా ప్రజలందరినీ తమ కుటుంబ సభ్యులుగానే ఎమ్మెల్యే చెవిరెడ్డి చూసుకుంటూ అడగకుండానే అన్నీ చేశారు.. తండ్రికి తగ్గ తనయునిగా అదే స్ఫూర్తితో సేవ చేయడానికి వచ్చిన మోహిత్ అన్నయ్యకు ఒక్క అవకాశం ఇవ్వాలని.. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విన్నవించారు." తిరుపతి రూరల్ మండలం రణధీరపురం పంచాయతీలో "మీతోనే మీ మోహిత్" కార్యక్రమంలో పాల్గొన్న హర్షిత్ రెడ్డి స్థానిక ప్రజలతో మమేకమై గత ఐదేళ్ల కాలంలో అక్కడి ప్రజలకు చేసిన మంచి, పూర్తి చేసిన అభివృద్ధి పనులను వివరించారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో "ఫ్యాన్" గుర్తుపై ఓటు వేసి మోహిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఇంతకాలం అడగకుండానే అన్నీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బిడ్డకు ఓటు వేసి అండగా నిలిచే అవకాశం వచ్చిందని, ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి మోహిత్ అన్నయ్యను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంతకాలం జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు యదావిధిగా మీ ఇంటి వద్దకు చేరాలంటే ముఖ్యమంత్రిగా జగనన్న, చంద్రగిరి ఎమ్మెల్యేగా మోహిత్ అన్న ఉండాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని అందరూ గుర్తించు కోవాలన్నారు. రణధీరపురం పంచా యతీలో సమస్యల పరిష్కారం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, ఇకపై కూడా అలాగే అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు. హర్షిత్ రెడ్డి విన్నపాలకు స్థానిక ప్రజల నుంచి సానుకూల స్పందన లభించింది. ఎన్నికల ప్రచారంకు వచ్చిన హర్షిత్ రెడ్డికి రణధీర పురం పంచాయతీ వాసులు గజమాలలతో ఘనంగా సత్కరించి పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చుతూ తమ మద్దతు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఎస్‌జె.పోట్లపూడి రాజేష్



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** మేమంతా సిద్ధం సభలో పాల్గొనేందుకు నెల్లూరుకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని చింతారెడ్డి పాలెం క్యాంపులో ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా వైసీపీ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సంజీవయ్య యువసేన అధ్యక్షులు పోట్లపూడి రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోట్లపూడి రాజేష్ సీఎం జగన్ కుశాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజేష్‌కు శాలువా కప్పి అభినందించి, ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలన్నారు. నాయుడుపేటలో వైసిపి నాయకులు మేమంతా సిద్ధం సభను విజయవంతం చేసిన సందర్భంగా అభినందనలు తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో వైసీపీ నాయకులు అందరూ కలిసి కట్టుగా పనిచేసి,ఎమ్మెల్యే సంజీవన్నను గతంలో కంటే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జగన్ సూచించారు. అనంతరం యువత పార్టీకి అండదండగా ఉండాలని ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపితం చేసే విధంగా అడుగులు వేయాలని ఆయన సూచించారు. యువతతోనే మంచి పాలన అందించగలమని యువత ప్రభుత్వానికి అండదండగా ఉంటూ జగనన్నకు తోడుగా నిలవాలని ఆయన కోరినట్లు తెలిపారు.

# యానాదుల అభివృద్ధి శూన్యం

**- తెలుగుదేశం పార్టీ నేత సుబ్బయ్య**



**ఎస్టీలు అభివృద్ధిపై మాట్లాడుతున్న సుబ్బయ్య**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజనులను ప్రభుత్వం ఆదుకోలేదంటూ తిరుపతి ఎస్టి సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు సుబ్బయ్య తెలిపారు. తిరుపతి సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు సుబ్బయ్య శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి, ఈ సమావేశంలో ఎస్టి సెల్ పార్లమెంటు అధ్యక్షులు సుబ్బయ్య మాట్లాడుతూ మొదటినుంచి గిరిజన ఆదుకున్న ఘనత అలనాటి తమపార్టీ ఆవిర్భాకర్త అధినాయకుడు నందమూరి తారక రామారావుకి దక్కిందని, తెలుగుదేశం పార్టీ పెట్టినప్పుడు రోజు నుంచే అనేక సంక్షేమ పథకాలతో గిరిజన ఆదుకున్నారని, అదే తరహాలో పూర్వపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తను అధికారంలో ఉన్నప్పుడు గిరిజనులకు సంక్షేమ పథకాలు గిరిజా పుత్రిక పేరిట 50,000 విదేశీ ఉన్నత పేరిట పది లక్షల రూపాయల పేరిట ప్రవేశపెట్టిన ఘనత తమ నాయకుడు, నారా చంద్రబాబునాయుడుకే దక్కిందని, నారా చంద్రబాబు నాయుడు గిరిజన సంక్షేమర్థ్యం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, గిరిజనులను ఆదుకున్నారని ,అదేవిధంగా ఉచిత కరెంటు, తండాలను ఏర్పాటు చేసి గిరిజన అభివృద్ధికై కృషి చేశారని తెలియజేశారు, ప్రస్తుతం వైకాపా ప్రభుత్వంలో గిరిజనులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని, ఈ ప్రభుత్వ హయాంలో ఎక్కడ గిరిజనులకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని, వారి అభివృద్ధికై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేసిన దాఖలాలు కనపడటం లేదంటూ ధ్వజమెత్తారు, ఆనాడు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ,గిరిజనులకు నేను ఉన్నాను నేను విన్నాను అని నినాదంతో గిరిజనులు నమ్మబలికి, రాష్ట్రంలో ఉన్న గిరిజనుల 42 లక్షల ఓట్లతో అధికారంలోకి వచ్చి, గిరిజనులు ఉక్కు పాదంతో తొక్కిన ఘనత అపధర్మ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆయన తెలియజేశారు, ఇకనైనా గిరిజనుల అప్రమత్తమై, ఎవరు గిరిజనుల అభివృద్ధికై కృషి చేస్తారో, అలాంటి నాయకులను ఎన్నుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సెల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వి. రమేష్, శ్రీకాళహస్తి మండలం నాయకులు, టీ.మనీ, రామకృష్ణ, సురేష్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలీసు కవాతు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కేంద్ర సాయుధ బలగాల అలిపిరి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు మంగళవారం ఈస్ట్ సబ్ డివిజన్ అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కొరమీనుగుంట, పద్మావతి నగర్, ఎస్బిఐ కాలనీ ప్రాంతాల పరిధిలో ఓటర్లను చైతన్యవంతులు చేస్తూ ఓటర్లందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా ఉపయోగించుకోవాలని కేంద్ర సాయిధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అలిపిరి ఎస్సైలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్లు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు షాదీమంజిల్ నందు ముస్లిం వెల్ఫేర్ నెట్వర్క్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలో వివిధ ప్రాంతాల కు చెందిన 170 కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. రంజాన్ పండుగ పురస్కరించుకుని ఆదివారం ఉదయం అందించడం జరిగినది. నెట్వర్క్ పూర్వ అధ్యక్షులు కమ్యూనిస్టు కాలేశా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నెట్వర్క్ గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ రంజాన్ నెల నిరుపేదల నెల అన్నారు. ఈ నెలలో ఆధ్యాత్మికత తోపాటు ఇస్లాంలో పాటించవలసిన ఐదు నిర్దిష్ట అంశాలైన అల్లా పై విశ్వాసముంచుట, ఐదు పూటలా నమాజ్ ఆచరించుట ఉపవాసము ఉండుట, హజ్ యాత్ర చేయుట తోపాటు పేదవాడి హక్కుగా జకాత్ ప్రతి ముస్లిం తన దగ్గర ఉన్న ధనంలో విలువైన వస్తువులలో 2.5% పేదవానికి తప్పనిసరిగా ఇవ్వాలని నిర్దిష్టింపబడినదని తెలిపారు. కమ్యూనిస్ట్ కాలేసా మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి నెట్వర్క్ ముస్లింల కొరకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందని తెలిపారు. నెట్వర్క్ సలహాదారు అబ్దుల్ రహీం మాట్లాడుతూ ముస్లింల పిల్లల చదువుకు, ఇతర సేవా కార్యక్రమాలను విస్తరింప చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెట్వర్క్ సభ్యులు షేక్ అన్వర్ బాషా, మహబూబ్ బాషా, రిటైర్డ్ టీచర్ రషీ, రా ఉఫ్ షేక్ జానీ బాషా, షేక్ కరీముల్లా, అప్సర, కరిముల్లా, గోల్డ్ నాజర్, మొబీన్, మహబూబ్ బాషా, గోల్డెన్ గౌస్, సాదిక్, షబ్బీర్, పెద్ద మసీదు అధ్యక్షులు షేక్ జిలాని బాషా, సెక్రటరీ గౌస్ బాషా, ఖాదర్ బాషా, తదితరులు పాల్గొని పేదలకు రంజాన్ కిట్లు అందించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకముందు మహబూబ్ బాషా దువాతో కార్యక్రమం ప్రారంభించారు.



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంచాలకులు రాజశేఖర్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పథక సంచాలకులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఎన్. రాజశేఖర్ తెలిపారు. ఆదివారం చిత్తూరు మండలం ముత్తుకూరు గ్రామపంచాయతీ నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు ఓటర్ల చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు హక్కు లేని 18 సంవత్సరాలు నిండిన మహిళలు, పురుషులు ఏప్రిల్ 15వ తారీఖు లోపల ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఉపాధి కూలీలకు,ప్రజలకు తెలియజేశారు. తదుపరి గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహాయ పథక సంచాలకులు డాక్టర్ బి సుబ్రహ్మణ్యం, ఏపీఓ చిన్న రెడ్డెమ్మ, టిఏలు నాగార్జున ,శ్రీనివాసులు రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి అండగా ప్రభుత్వం

**గూడూరు, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదల్లో గాయపడిన నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మేమంతా సిద్ధం కార్యక్రమంలో భ జిల్లాల పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన గూడూరు డివిజన్ చిల్లకూరు మండలం వల్లిపేడు గ్రామానికి చెందిన గడ్డం పెద్ద సుబ్బయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య ముఖ్యమంత్రికి తనకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితంగా శస్త్రచికిత్స చేసినట్లు తెలిపి ధన్యవాదాలు తెలియపారు. దీంతో ముఖ్యమంత్రి స్పందిస్తూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కూడ మెరుగైన సౌకర్యం కల్పించడం జరిగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రతి సచివాలయం పరిధిలో ఒక ఆరోగ్య కేంద్రం, మండలం పరిధిలో రెండు నుంచి మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మెరుగైన పరిస్థితి లో కాన్పులు జరిగేలా సిహెచ్సిలు 24గంటల వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులకు సూచించారు. బాధితుడి వెంట నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు ఎంఎల్సీ వల్లిపేడు గ్రామానికి చెందిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రభుత్వ వైద్యశాల చైర్మన్, కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు ఉన్నారు.

## పార్టీ గెలుపునకు కృషి చేయాలి



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గం వైకాపా కార్యాలయంలో ఆదివారం చేవూరు విజయమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో చెన్నూరు విజితా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గూడురు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మేరిగ మురళీధర్ విజయం కోసం రాబోయే ఎలక్షన్‌లో గూడూరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్లు అందరూ బాధ్యతగా ఐక్యమత్యంతో బూత్ కమిటీలు, మరియు గృహ సారుదులు. స్థానిక నాయకులు తోసమన్వయం చేసుకుంటూ, పార్టీ గెలుపు కోసం సోషల్ మీడియా వేదికగా గూడూరు అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగే పార్టీ కార్యక్రమాలన్నీ. ప్రజల్లోకి చేరవేయాల్సిందిగాదిశ నిర్దేశం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్, విష్ణువర్ధన్ రెడ్డి, గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ రుద్రరాజు శ్రీనివాసులు, గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి, కాంద్ర నారాయణరెడ్డి, గూడూరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట నాయకులను అభినందించిన సీఎం జగన్

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** మేమంతా సిద్ధం సభలో పాల్గొనేందుకు నెల్లూరుకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని చింతారెడ్డి పాలెం క్యాంపులో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు తంబిరెడ్డి సురేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తంబిరెడ్డి సురేష్ రెడ్డి సీఎం జగన్మోహన్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట వైసిపి నాయకులు మేమంతా సిద్ధం సభను విజయవంతం చేసిన సందర్భంగా అభినందనలు తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో వైసీపీ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి,ఎమ్మెల్యే సంజీవన్న ను గతంలో కంటే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి సూచించారు.



# పరిశుభ్రమైన వాతావరణంతోనే ఆరోగ్యం

### - ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పరిశుభ్రమైన వాతావరణంలో జీవిస్తూ మంచి ఆరోగ్యాన్ని అందిపుచ్చుకొని మన ఆరోగ్యం మన చేతిలో అనే నినాదంతో జీవనం సాగించాలని ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ పిలుపునిచ్చారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎస్వీ వైద్య కళాశాల సామాజిక వైద్య విభాగంలో వైద్య విద్యార్థులతో చర్చ సమావేశం నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపుమేరకు మాన ఆరోగ్యం మన హక్కు అనే నినాదంతో క్రమం తప్పకుండా ప్రతి ఒక్కరూ గంటసేపు వ్యాయామం చేయడం మన ఆరోగ్యంలో ఒక భాగంగా అలవర్చుకోవాలని కోరారు. అనంతరం ఎస్వి వైద్య కళాశాలకు సంబంధించిన వివిధ విభాగాల వైద్యులు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందేశాన్ని ఇచ్చారు.

**ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలి**
**- వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు**



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ నిత్యం ఆరోగ్యపట్ల నియమాలు చాలా జాగ్రత్తగా కాపాడుకుంటూ మంచి అలవాట్లను అలవర్చుకొని ఆకుకూరలు పప్పు దినుసులు పండ్లు లాంటి ఆహారాన్ని తీసుకుంటూ వాతావరణంలో మార్పులను అనుసరిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు నిర్వహించుకొని, వైద్యులను సంప్రదించి ఆరోగ్య సూత్రాలు సలహాలు తీసుకొని ప్రతిరోజూ నడకను అలవాటు చేసుకోవాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం వంతులుగా జీవించగలమని తెలిపారు.

**ఆరోగ్యంపట్ల మంచి శ్రద్ధ వహించాలి...**
**- వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణ మూర్తి**



ప్రతి వైద్య విద్యార్థివారి ఆరోగ్యం మీద కూడా మంచి శ్రద్ధ వహించి ఆరోగ్యానికి కావాల్సిన స్వచ్ఛమైన మంచి ఆహారం ప్రతినిత్యం మంచి అలవాట్లను అలవర్చుకొని వైద్య విద్యతోపాటు సమాజానికి సేవలుగా నిలవాలని వైద్య విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.

**సంపూర్ణమైన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి...**
**- మైక్రో బయాలజీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయకుమార్**

వ్యాధులు వైపరీత్యాలు మరణం, వైకల్యానికి కారణాలుగా ఉన్నాయని, నాణ్యమైన ఆరోగ్య సేవలు విద్య, సమాచారం, అలాగే సురక్షితమైన తాగునీరు స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారం నాణ్యమైన నివాసం, మంచి పని, పర్యావరణ పరిస్థితులు స్వేచ్ఛను పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ప్రతిచోట పొందేందుకు ఈ సంవత్సరం నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదంతో సంపూర్ణమైన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.



వ్యాయామం చేస్తున్న వైద్య విద్యార్థులు

**ప్రతినిత్యం వ్యాయామం అవసరం..**
**- వ్యాయామ అధ్యాపకులు, డాక్టర్ శరవనన్**



వైద్య విద్యార్థులు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ మంచి ఆరోగ్యంతో జీవించాలని, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతినిత్యం వ్యాయామం అవసరమని, వైద్య విద్యను అభ్యసిస్తూ ఆటలు, పాటలు, వ్యాయామం క్రమం తప్పకుండా అలవాటు చేసుకున్నట్లయితే, సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చునని, అవుట్ డోర్ ఇండోర్ ఆటల వలన మానసిక క్షోభ నుంచి ఉపశమనం పొందవచ్చునని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

**మన ఆరోగ్యం మన హక్కు..**
**- కళాశాల ప్రజా సంబంధాల అధికారి వీర కిరణ్**



ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది కాలుష్య నియంత్రణకు గురై అనారోగ్యం పాలతో ఆరోగ్యానికి ముప్పును కొని తెచ్చుకుంటు న్నారని, అందువలన ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ మేరకు మన ఆరోగ్యం మన హక్కు అనే నినాదంతో నాణ్యమైన ఆరోగ్య సేవలు, విద్య సమాచారం, అలాగే సురక్షితమైన, స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన నివాసం, మంచి పని పర్యావరణ పరిస్థితులు స్వేచ్ఛను పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ప్రతిచోట పొందేందుకు హక్కు ఉంది. కనుక మన ఆరోగ్యాన్ని ప్రతి నిత్యం వైద్యుల సలహాలు సూచనలు మేరకు, ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి ఇండోర్, అవుట్డోర్ వాయు కాలు ష్యం వలన ప్రతి ఐదు సెకండ్లకు ఒక ప్రాణాన్ని తీస్తోంది. డబ్ల్యూ హెచ్ఓ కౌన్సిల్ ఆన్ ది ఎకనామిక్స్ ఆఫ్ హెల్త్ ఫర్ ఆల్, కనీసం 140 దేశాలు తమ రాజ్యాంగంలో ఆరోగ్యాన్ని మానవ హక్కుగా గుర్తించాయి, అయినప్పటికీ దేశాలు తమ జనాభా ఆరోగ్య సేవలను పొందేందుకు అర్హులని నిర్ధారించడానికి చట్టాలను ఆమోదించడం ఆచరణలో పెట్టడం లేదు. ఈ రకమైన సవాలను పరిష్కరించడానికి ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2024 యొక్క థీమ్ ' నా ఆరోగ్యం నా హక్కు' డబ్ల్యూహెచ్ఓ ప్రకటించడం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలంటే ప్రకృతిని, వారి వారి అలవాట్లల్లో కొన్ని మార్పులు చేసుకున్నట్లయితే, ప్రతినిత్యం వ్యాయామం, నడక అలవాటు కొన్ని ఆరోగ్యంగా జీవించాలి.

## ఆరోగ్యమే మహాభాగ్యం



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ఆరోగ్యమే మహాభాగ్యం అని ఎస్ఆర్ పురం వైద్యాధికారి డాక్టర్ సందీప్ రాజ్ అన్నారు ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారులు వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ రాజ్ మాట్లాడుతూ ఎంత ధనము సంపాదించిన ఆరోగ్యంగా లేకపోతే హానికరమే అని అన్నారు అలాగే అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఫాస్ట్ ఫుడ్ ఎక్కడబడితే ఇష్టం వచ్చినట్లు తినకూడదు. బతకడానికి తినాలి కానీ తినడానికే బతక కూడదు అని అన్నారు. అందరూ ఆనందంగా సంతోషంగా జీవితాన్ని ఆస్వాదిస్తే వారికి ఎటువంటి అనారోగ్యం సోకదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి గిరిబాబు సిహెచ్ఓ మునుస్వామి, సూపర్‌వైజర్ గంగాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ పద్మజ, ఫార్మసిస్ట్ జగదీష్, భారతి, ఎమ్ఎల్‌హెచ్‌పీ కవిత, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంపై పొణకా దంపతులతో సమాలోచన

**గూడూరు, మేజర్‌న్యూస్:** మేమంతా సిద్ధం బస్సు యాత్ర లో భాగంగా నెల్లూరుకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని పొణకా దంపతులు కలిశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పొణకా దేవసేనమ్మ , వైకాపా నేత పొణకా శివకుమార్ రెడ్డి లతో నియోజకవర్గ స్థాయిలో పార్టీ పరిస్థితులపై చర్చించినారు. సీఎం జగన్ మోహన్ రెడ్డికి పొణక దంపతులు పూల మొక్కను అందజేశారు.



# నా ఆరోగ్యం నా హక్కు...

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక యుగంలో విద్య తర్వాత, వైద్యం కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యా, వైద్యం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లాక కార్పొరేట్ విద్య, కార్పొరేట్ వైద్యం సాధారణ జబ్బులు, ఎల్ కె జి విద్య కోసం లక్షల్లో ఖర్చు చేయాల్సి వస్తోంది. ఏటా ఏప్రిల్ 7వ తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారు ఈ తరుణంలో పేదవాడికి ఉచితంగా అందించాల్సిన వైద్యం ఖర్చుతో కూడుకున్నవిగా మారి పేదలకు ప్రభుత్వ ఆసుపత్రులు, ఉన్నత వర్గాలకు చెందిన ధనికులకు కార్పొరేట్ వైద్యం ఇలా రెండుగా విడిపోయాయి. నీ ఆరోగ్యం నీ చేతుల్లో అంటూ మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలతో ప్రతి ఒక్కరికి అవసరమైన ఆరోగ్య సేవలు, విద్య సమాచారం, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి, మంచి పౌష్టికాహారం, నాణ్యమైన నివాసం, మంచి పని పర్యావరణ పరిస్థితిలు, వివక్ష నుంచి స్వేచ్ఛను పొందడం కోసం ప్రతి ఒక్కరికి ప్రాథమిక మానవ హక్కు.

**రెగ్యులర్ వ్యాయామం:** రెగ్యులర్ శారీరక శ్రమ ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి, గుండె హృదయనాళ వ్యవస్థను బలోపేతం చేయడానికి, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వారానికి రెండు లేదా అంతకంటే ఎక్కువ రోజులు కండరాలను బలోపేతం చేసే కార్యకలాపాలతో పాటు కనీసం 150 నిమిషాల మితమైన ఏరోబిక్ వ్యాయామం లేదా వారానికి 75 నిమిషాల తీవ్రమైన వ్యాయామం చేయాలని లక్ష్యంగా పెట్టుకోండి.

**ఆరోగ్యకరమైన ఆహారం:** పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా ఉన్న సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం వల్ల మొత్తం ఆరోగ్యం దీర్ఘాయువుకు తోడ్పడటానికి అవసరమైన పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు ఫైబర్‌లను అందిస్తుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలు అధిక మొత్తంలో సోడియం, సంతృప్త కొవ్వుల తీసుకోవడం పరిమితం చేయండి.

**తగినంత నిద్ర :** శారీరక, మానసిక ఆరోగ్యానికి నాణ్యమైన నిద్ర అవసరం. మీ శరీరం విశ్రాంతి తీసుకోవడానికి, మరమ్మత్తు చేయడానికి, పునరుజ్జీవింపజేయడానికి ప్రతి రాత్రికి 7-9 గంటల నిద్రను లక్ష్యంగా పెట్టుకోండి. విశ్రాంతి తీసుకునే నిద్రవేళ దినచర్యను సృష్టించండి, నిద్రపోయే ముందు కెఫీన్ ఎలక్ట్రానిక్ పరికరాలను నివారించండి సౌకర్యవంతమైన నిద్ర వాతావరణాన్ని నిర్వహించండి.

**ఒత్తిడి నిర్వహణ:** దీర్ఘకాలిక ఒత్తిడి ఆరోగ్యం దీర్ఘాయువుపై హానికరమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. మైండ్‌ఫుల్‌నెస్ మెడిటేషన్, లోతైన శ్వాస వ్యాయామాలు, యోగా లేదా ప్రకృతిలో సమయం గడపడం వంటి ఒత్తిడిని తగ్గించే పద్ధతులను ప్రాక్టీస్ చేయండి. ఆనందం, విశ్రాంతిని కలిగించే అభిరుచులు, కార్యకలాపాలను పెంపొందించుకోండి.



సమవేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కరుణ కుమార్

**సామాజిక సంబంధాలు:** మెరుగైన మానసిక ఆరోగ్యం దీర్ఘాయువుతో బలమైన సాంఘిక సంబంధాలు స్వంతం అనే భావన ముడిపడి ఉంది. రెగ్యులర్ ఇంటరాక్షన్‌లు, యాక్టివిటీలు సపోర్ట్ నెట్‌వర్క్‌ల ద్వారా స్నేహితులు, కుటుంబం కమ్యూనిటీ సభ్యులతో కనెక్ట్ అయి ఉండండి.

మద్యం వినియోగాన్ని పరిమితం : అధికంగా ఆల్కహాల్ తీసుకోవడం వల్ల కాలేయ వ్యాధి, హృదయ సంబంధ సమస్యలు కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. ఆల్కహాల్ తీసుకోవడం మితమైన స్థాయికి పరిమితం చేయండి.

**పొగాకు వాడకాన్ని నివారించండి:** ప్రపంచవ్యాప్తంగా నివారించదగిన మరణాలకు ప్రధాన కారణాలలో ధూమపానం ఒకటి, క్యాన్సర్, గుండె జబ్బులు శ్వాసకోశ రుగ్మతలతో సహా అనేక ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంది. దీర్ఘాయువు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ధూమపానం, సెకండ్‌హ్యాండ్ పొగకు గురికాకుండా ఉండండి.

**రెగ్యులర్ హెల్త్ స్క్రీనింగ్‌లు:** రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు స్క్రీనింగ్‌లు సంభావ్య ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడతాయి, ఇది సకాలంలో చికిత్స కోసం అనుమతిస్తుంది. రక్తపోటు తనిఖీలు, కొలెస్ట్రాల్ పరీక్షలు, మామోగ్రామ్‌లు కొలొరెక్టల్ స్క్రీనింగ్‌ల వంటి స్క్రీనింగ్‌ల కోసం సిఫార్సు చేయబడిన మార్గదర్శకాలను అనుసరించండి.

**ఆరోగ్యకరమైన బరువు:** ఊబకాయం అనేక దీర్ఘకాలిక వ్యాధులకు ముఖ్యమైన ప్రమాద కారకం జీవితకాలాన్ని తగ్గిస్తుంది. సమతుల్య ఆహారం క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి ప్రయత్నించండి.



# జగనన్న పాలనకు దళితుల బ్రహ్మరథం

**– కూటమి కుట్రలకు చరమగీతం పలకనున్న ప్రజలు**

**: ఎస్సీ కమిషన్ సభ్యుడు ఆనంద ప్రకాష్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దేశంలో ఎక్కడా లేని విధంగా అంబేద్కర్ భావజాలంతో ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్రెడ్డి అందించింది. సంక్షేమ పాలనకు దళిత ప్రజానీకం బ్రహ్మరథం పడుతూ రానున్న ఎన్నికల్లో సంక్షేమ సారథి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సన్నిద్ధమవుతున్నారని ఎస్సీ కమిషన్ సభ్యుడు ఆనంద ప్రకాష్ స్పష్టం చేశారు. ఆదివారం ఓ ప్రైవేటు హొటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో గత నాలుగు రోజులుగా పుంగనూరు, పీలేరు, తిరుపతి నియోజకవర్గాలలో వైఎస్ఆర్సిపీ అభ్యర్థులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయరెడ్డి గెలుపు కోసం ప్రచారం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎక్కడ కెళ్లినా దళిత, గిరిజనన, మైనార్టీలు జగనన్న అందించిన సంక్షేమ పాలనపై మక్కువ చూపుతున్నారన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్రెడ్డిల పట్ల ప్రజలు ఎనలేని గౌరవం చూపుతున్నారన్నారు. మళ్లీ జగనన్న గెలుపుతోనే తమకు గౌరవం, అభివృద్ధి అని చెప్పడం చూస్తే జిల్లాలో వైఎస్ఆర్సిపీ అభ్యర్థుల గెలుపు ఖాయమనిపిస్తోందన్నారు. రూ. 2 లక్షలా 75 వేల కోట్లు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి అందించడంతో పాటు 65 వేల కోటి రూపాయలు దళితుల సంక్షేమానికి జమ చేయడంతో పాటు 99 శాతం హామీలు నెరవేర్చిన మనత ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్ర విభజనకు కారకుడైన కిరణ్ కుమార్ రెడ్డి పదేళ్లు హైదరాబాద్లో లో కూర్చొని నేడు ఎన్నికల వేళ బూటకపు మాటలు చెపితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అధికారం కోసం కూటమి పేరుతో కుట్రలకు తెరలేపుతూ దుష్ప్రచారాలు చేసే వారికి ప్రజా గుణపాఠం తప్పదని స్పష్టం చేశారు. పెత్తదారుల మోసాలను భగ్నం చేసి పేదల పక్షపాతి జగనన్న గెలుపుతో పేదల ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు బడుగు, బలహీనవర్గాలు, మైనారిటీ ప్రజలు సిద్ధమవుతున్నారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపీ దళిత విభాగం నేతలు మల్లారపు మధు, వెంకటస్వామి, నక్కా వెంకటరమణ, ఎల్లప్ప, నాగేంద్ర పాల్గొన్నారు.

# పైసలిస్తే చాలు...దేవుని భూములు రిజిస్ట్రేషన్!

( మొదటి పేజీ తరువాయి...)

అలాంటి చోట మరింత కాసులు ముట్ట చెబితే సాక్షాత్త ఆ దేవుని భూములే రిజిస్ట్రేషన్ చేయడానికి వెనుకడుగు వేయడం లేదట. ఈ విషయం ఎందులో బాధితులు సమంత ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తున్న ఫలితం లేకపోవడంతో అక్కడి అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైందని తెలుస్తోంది. మరిన్ని వివరాలను పరిశీలిస్తే.. జిల్లా అధికారులకు అన్నీ తెలుసట ఈ మాట సబ్ రిజిస్టర్ నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రజలకు చెబుతున్న మాట. జిల్లా ప్రభుత్వ అధికార్లు పాకాల సబ్ రిజిస్ట్రార్ తో కుమ్మక్కై వారినుంచి భారీ ముడిపులు అందిస్తున్న కారణంగానే వారు తమ జోలికి రారన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఇక నిఘా సంస్థల పరిస్థితి కూడా అదే అని వారి వాదన. పాకాలలో సబ్ రిజిస్ట్రార్ భూములు రిజిస్టేషన్ చేయాలంటే వేల రూపాయలే కాదు లక్షలు రూపాయలు తీసుకొని మాగ్రాలో దేవాదాయ ధర్మాదాయ శాఖా భూములు,గ్రామ కంఠం కూడా రిజిస్టేషన్ చేసిన సంఘటన పూతలపట్టు మండలం తేనేపల్లి రెవెన్యూ గ్రామ లో ఆలస్యంగా వెలుగుచూసింది. తిరుపతి జిల్లా కలెక్టర్ గారు కారుణించాలని భాదితులు మనవి చేస్తున్నారు. భాదితులు కథనం మేరకు వివరాలు ఇలాఉన్నాయి.లి పూతలపట్టు మండలం తేనే పల్లి రెవెన్యూ లెక్కల డా కలలో ఉన్న23 సర్వే నెంబర్లు లో 78 సెంట్లు భూమిని 2024 మార్చి 5 వతేది అదే పాపినాయుని పల్లి గ్రామానికి చెందిన నరసింహులు నాయుడుకు రిజిస్ట్రేషన్ చేశారని పాపినాయుని పల్లికి చెందిన బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తేనే పల్లి రెవెన్యూ గ్రామ లెక్కలలో సర్వే నెంబరు 23 నందు 73 సెంట్లు దేవదయ శాఖ భూమిని నరసింహులు నాయుడు బంధువు అయిన వజ్జిరెడ్డిపల్లి పోస్టు పేట అగ్రహారంకు చెందిన పైరు లేట్ అన్నస్వామి కుమారుడు పేరుతో తనకు ఉన్నఅర్థిక, రాజకీయ పలుకుబడితో నకిలీ పట్టాదారుని పసుపుస్తకం సృష్టించి కోన్నాడు. దీంతో నరసింహులు స్వామి వారి దేవాదాయశాఖ భూమిని పాపినాయునిపల్లి గ్రామానికి చెందిన లెట్ చిన్నబ్బ నాయుడు కుమారుడు నరసింహులు నాయుడు పేరుతో పాకాల సబ్ రిజిస్ట్రార్ కు సుమారు 2లక్షలు రూపాయలు మామూళ్లు తీసుకొని 2024 మార్చి 5 వతేది న రిజిస్టేషన్ చేశారని భాదితులు ఆందోళన చెందుతున్నారు. పూరాతన కాలం నుంచి 23 సర్వే నెంబరు నందు 78 సెంట్లు విస్తీర్ణం గలభూమి దేవాదాయ ధర్మాదాయ శాఖా భూమి ని నరసింహు లు నాయుడు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తమకు వచ్చిన సమాచారం మేరకు పి.నరదింహులు, టి.రామయ్య, పెద్దమల్లయ్య,లు సర్వే నెంబరు 23 నందు 78 సెంట్లు విస్తీర్ణం గల దేవాదాయ శాఖ భూమి రిజిస్టేషన్ చేయకూడదని అభ్యంతరం చేస్తూ లిఖితపూర్వకంగా పాకాల సబ్ రిజిస్ట్రార్ కు పిర్యాదు సమర్పించితే సబ్ రిజిస్టర్ మేరకు దిక్కున్న చోట చెప్పుకోండి నేను దేవాదాయశాఖ భూములు,గ్రామ కంఠం వంటి భూములు రిజిస్టేషన్ చేస్తాను మీరు ఏదైనా ఉంటే మీరు కోర్టులో తెల్సుకోమని దౌర్జన్యం చేసి బయట గెట్టారని వారు స్పష్టంచేశారు. అయిన 2024 జనవరి 5 వతేది న పాకాల సబ్ రిజిస్ట్రార్ ,స్టాంపులశాఖ అధికారి సుమారు 2లక్షలు రూపాయలు తీసుకొని దేవాదాయశాఖ భూములు నరసింహులు నాయుడుకు రిజిస్టేషన్ చేశారు అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. లిపాపినాయనిపల్లి గ్రామంలో..నరసింహులు స్వామి వారి గుడి ఉంది.అ గుడిదగ్గర దేవరెద్దులు ఉన్నాయి. దేవాదాయశాఖ భూములు ను రాత్రికి రాత్రి దేవాదాయశాఖ భూమిని,చింతమాను ను ఆక్రమించుకొని దేవరెద్దులు ను కూల్చడానికి వి.శ్రీని వాసులు కుమారుడు నరేంద్ర, అంజలమ్మ,పెద్దబ్బ పెన్సింగ్ చేసి తమ పై దౌర్జన్యం చేశారని సబ్ రిజిస్ట్రార్ కు పిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. అంతేకాకుండా గ్రామకంట్టం భూమి సైతం రిజిస్టేషన్ చేసినట్లు వారు వాపోయారు. కావున దేవాదాయ ధర్మాదాయ శాఖా భూములు ,గ్రామకం ట్టం భూములు మామూళ్లు తీసుకొని రిజిస్టేషన్ చేసిన పాకాల సబ్ రిజిస్టర్ పై సమగ్రమైన విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరు తున్నారు.ఇది ఇలా ఉండగా భూమి రిజిస్టేషన్ కు 21,000 తీసుకొని రిజిస్ట్రేషన్ సందర్భంలో 30 వేలు ఇవ్వాలని పాకాల సబ్ రిజిస్ట్రార్ డిమాండ్ చేసి ఇరువర్గాల మధ్య వాగ్వా వాదం జరిగినట్లు తెలిసింది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే సబ్ రిజిస్టర్ అనతి కాలంలోని రూ, కోట్లకు పడగలెత్తి అక్రమ సొమ్ముతో విలాసవంతమైన జీవితం గడుపుతున్నారని తెలిసింది. పూర్తిస్థాయిలో బాధితుల విన్నపం మేరకు జిల్లా కలెక్టర్ విచారణ జరిపిస్తే ఇక్కడ కొన్న అవినీతి బయటపడే అవకాశం ఉందని పలువురు బాధితుల విన్నపం.





# మంచి చేసిన జగనన్నని ప్రజలు మర్చిపోరు

**యువ ఆత్మీయ సదస్సులో ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగా మురళి, రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి**



**కోట, మేజర్ న్యూస్...**రానున్న సాధారణ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాన్ ప్రభంజనం తధ్యమని తిరుపతి పార్లమె ంట్ అభ్యర్థి మద్దెల గురుమూర్తి, గూడూరు ఎమ్మెల్యే అ భ్యర్థి మేరీగా మురళీధర్ , రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి సాంప్ర సాద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని విద్యా నగర్లో గ్రీన్ అవెన్యూ వెంచర్ వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు,యువకులు, కార్యకర్తలు,ఎంపీటీసీలు ,సర్పంచులు ముఖ్య నేతలతో యువ ఆత్మీయ సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి మద్దెల గురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు బటన్ నొక్కి ప్రజలకు నేరుగా అందించారన్నారు. ఆయన రుణం తీర్చుకునే సమయం వచ్చిందని రెండు బట్టన్ లను నొక్కి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈరోజు యువత సోషల్ మీడియా, ఇంటర్నెట్ ను బాగా ఉపయోగిస్తున్నారని.. దానిలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేశారో గమనించాలన్నారు.గత పాలకులుకు ప్రస్తుత పాలకులకు తేడాను గమనించాలన్నారు. త్వరలో ఈ ప్రాంతంలో క్రిస్ సిటీ ,జిందాల్ పరిశ్రమలు రాబోతున్నాయన్నారు దానిలో యువతకు 75% ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలనే ప్రతిపాదన జగన్మోహన్ రెడ్డి సూచించారన్నారు.ప్రతి ఒక్కరికి జగనన్న మీద ఉన్న అభిమానం చాటుకునే అవకాశం వచ్చిందన్నారు. తిరుపతి,గూడూరు నియోజకవర్గాలలో గెలిచేది వైయస్సార్సీపి అభ్యర్థులేనని స్పష్టం చేశారు. అనంతరం మేరీగ మురళీధర్ మాట్లాడుతూ మంచి చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని చరిత్ర ఇదే చెబుతుందని వెల్లడించారు. ప్రజలను నిలువనా ముంచిన చంద్రబాబు నాయుడుకి ఘోర పరాభవం తప్పదని ఈ ఎన్నికల్లో కూడా మరోసారి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా పుంజుకోగలిగాయని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి అజెండాగా మరింత మెరుగైన పాలనను అందించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. కోట ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరణను ఎప్పటికీ మరిచిపోనని తెలిపారు. పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు అభివృద్ధి లేదని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని 1 లక్ష 35 వేల సచివాలయ ఉద్యోగాలు అభివృద్ధి కాదా.. హెల్త్ సెంటర్లు, వాలంటీర్ వ్యవస్థ, 17 మెడికల్ కాలేజీలు, హార్బర్లు, 30 వేల ఇళ్లపట్టాలు, వాలంటీర్ వ్యవస్థ ఇదంతా అభివృద్ధి కాదా అంటూ తెలుగుదేశం పార్టీపై ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికలలో కోట మండలంలో అత్యధిక మెజారిటీతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ తుందిబి మోగించబోతుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వినోద్ కుమార్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయ రెడ్డి, గూడూరు నియోజకవర్గ పరిశీలకులు ఎంఆర్సి రెడ్డి, ఎంపీపీ దాసరి అంజమ్మ ,జడ్పిటిసి దాసరి కోటయ్య, ఎంపీటీసీ మోబీన్, వైసీపీ నాయకులు ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, శ్రీరామ్ గురు స్వామి, సన్నారెడ్డి చెంచు రాఘవరెడ్డి, యువ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి ఉప్పల ప్రసాద్ గౌడ్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## ప్రజాధనం దోచుకునే అభ్యర్థి ప్రజలకు అవసరమా.?

**టిడిపి నగర అధ్యక్షుడు శంకర్ నారాయణ**



**తిరుపతిఎడ్యుకేషన్,మేజర్న్యూస్...**తిరుపతిలో తన వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకోవడానికి 6 లక్షలకు పైగా నగరపాలక సంస్థ నిధులను దుర్వినియోగం చేసిన వ్యక్తి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి ఆరాటపడుతున్నాడని, అటువంటి వ్యక్తి ప్రజలకు అవసరం లేదని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు వట్టికుంట శంకరనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 4 నుంచి 5 వేల ఓట్లు కలిగిన కార్పొరేషన్ డివిజన్ నుండి ప్రాతినిధ్యం వహించే భూమన అభినయ రెడ్డి తన కన్న తండ్రిని బెదిరించి ఆయన రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చి తాను ఎమ్మెల్యే కావాలని కోరుకున్నారన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భాగంగా నగరపాలక సంస్థ ఇచ్చిన టిడిఆర్ బాండ్లలో పెద్ద ఎత్తున అవినీతి దాగి ఉందన్న సమాచారంతో టిడిఆర్ బాండ్ల అమలును పురపాలక శాఖ తాత్కాలికంగా నిలుపుదల చేసిందని, ఈ నేపథ్యంలో ఇప్పటివరకు బాధితులకు ఇచ్చిన టిడిఆర్ బాండ్ల వివరాలను అందించాలని ఉన్నత స్థాయి అధికారి కోరిన ఇప్పటివరకు ఆ సమాచారాన్ని వారికి పంపలేదని, అవినీతి జరిగింది కాబట్టి ఉన్నతాధికారులకు ఆ విషయాలను చేరవేయలేదన్నారు. ప్రజలు ఇటువంటి వ్యక్తులను నమ్మి రానున్న ఎన్నికల్లో ఓట్లు వేస్తే రాబోయే రోజుల్లో ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదన్నారు. మరోవైపు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి సింహం సింగిల్ గా వస్తుందని చెప్పడం తప్పని, వారు చెప్పే సింహం జగన్ శవాలతో వస్తారని ఎద్దేవా చేశారు. అధికారం కోసం శవ రాజకీయాలు చేయడం ఇప్పటివరకు రాష్ట్ర చరిత్రలో చూడలేదని, వైసిపి మళ్లీ అధికారంలోకి రావడానికి శవ రాజకీయాలు చేస్తున్నారన్నారు. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సొంత చెల్లి తన అన్నకి ఓటు వేయవద్దని చెప్పడం చూస్తున్నామన్నారు. సొంత కుటుంబ సభ్యులే వారిని వ్యతిరేకిస్తున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలందరూ ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అల్లా దయ ముస్లీం సోదరులపై ఉండాలి

## ఇఫ్తార్ విందులో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...ముస్లీం సోదరులపై అల్లా దయ మెండుగా ఉండాలని తెలుగుదేశం బిజేపీ బలపరుస్తున్న తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు ఆకాంక్షించారు. ఆదివారం రాత్రి అభూబకర్ షాది మహల్ లో ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు ముస్లీం సోదరులుతో రోజా విడిచే దైవ ప్రార్థనలు చేశారు. ప్రార్థనలు అనంతరం ఇఫ్తార్ విందును ముస్లీం సోదరులు ఆరగించారు. ఎంతో నిష్టగా రంజాన్ మాసంలో ముస్లింలు అల్లా దయ కోసం ప్రార్థన నిర్వహించడం గొప్ప విషయం అని శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహబూబ్ బాషా, మున్నా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నరసింహ యాదవ్, కోడూరు బాలసుబ్రమణ్యం, ఆర్సీ మునికృష్ణ, దంపుడు భాస్కర్ యాదవ్, వట్టికుంట శంకర్ నారాయణ, రవి నాయుడు, అహ్మద్ హుస్సేన్, ఖాజా మొహిద్దిన్, నస్రుద్దీన్, అబ్దుల్ లతో పాటు జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి ఆనంద్, నగర అధ్యక్షుడు రాజా రెడ్డి పాల్గొన్నారు.



## జీవనశైలి మార్పుతో ఆరోగ్యం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

మారుతున్న కాలానికి అనుగుణంగా జీవనశైలి మార్పుతో ఆరోగ్యం లభిస్తుందని, లక్ష్యానికి చేరుకోవాలంటే ఆరోగ్యవంతులుగా ఉంటూ జీవితంలో ఏదైనా సాధించవచ్చని రష్ ఆసుపత్రి అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదివారం రెడ్డి రెడ్డి కాలనీలోని రష్ హాస్పిటల్ లో రోగులకు ఆరోగ్య సూత్రాలను తెలియజేశారు. పరిశుభ్రమైన వాతావరణంలో జీవిస్తూ మంచి ఆరోగ్యాన్ని అందిపుచ్చుకొని మన ఆరోగ్యం మన చేతిలో అనే నినాదంతో జీవనం సాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో డా.కృష్ణ కాంత్, డా.గౌరీ,డా.లీలావతి, డా.రవిశంకర్, డా.కృష్ణ, డా.బాబు, కరీం, రోజా, రేష్మి పాల్గొన్నారు.

## కేజ్రీవాల్ అక్రమ అరెస్టుకు ఆప్ సామూహిక ఉపవాస దీక్ష



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ....ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్టు ఖండిస్తూ ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సామూహిక ఉపవాస దీక్షను ఆరంభించారు. ఈ కార్యక్రమానికి ఇండియా కుటమీలో భాగస్వాములైన సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపి ప్రసంగించారు. ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్, రాష్ట్ర కార్యదర్శి కల్లూరి బాల సుబ్రమణ్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట చలపతి, రాష్ట్ర అధికార ప్రతినిధి కోడివాక చెందు, తిరుపతి అసెంబ్లీ ఇన్చార్జి బోంతల రాజేష్ రాయల్ సి.పి.ఐ.తిరుపతి జిల్లా కార్యదర్శి బి.మురళి,సి.పి.ఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు,సి.ఐ.టి.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మంగాటి గోపాల్ రెడ్డి లు పాల్గొని మాట్లాడారు.డిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్ట్ ను భారత దేశ పౌరులే కాకుండా, ఇతర దేశస్తులు కూడా సంఘీభావం తెలుపుతుంటే మన దేశ ప్రధాని మౌనం వహించడం చాలా బాధాకరమన్నారు. ఈ అరెస్టు వెనకాల భారతీయ జనతా పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని విపక్ష నేతలను జైల్లో పెట్టుకునే కార్యక్రమం చేస్తున్నదని ధ్వజమెత్తారు. తక్షణమే క్షమాపణ చెప్పి అరవింద్ కేజ్రీవాల్ ను విడుదల చేసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనేల చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు న్యాయస్థానం జోక్యం చేసుకొని తక్షణమే అరవింద్ కేజ్రీవాల్ ను విడుదల చేయాలన్నారు లేనిపక్షంలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బి.జె.పి అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఇండియా కూటమి అభ్యర్థులు ఓడిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆప్ నీలా విజయ్ భాస్కర్, జయకుమార్, నరసింహులు, రాధ కృష్ణ,విశ్వనాధం, శివా రెడ్డి, సుబ్రమణ్యం, యస్.జయ చంద్ర, బి.సునీల్, సతీష్, పవన్ పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీలో చేరిన 150 మంది యువకులు

**చంద్రగిరి, మేజర్ న్యూస్...** చంద్రగిరి మండలంలో టీడీపీకి కళ్ళు బైర్లు కమ్మేలా భారీ షాక్ తగిలింది. చంద్రగిరి మండలం డోర్నకంబాల, మడపంపల్లి, గంగుడుపల్లి, తాటికోన, చవట కాలవ, బోనకాలువ గ్రామాల నుంచి 150 మంది యువకులు మూకుమ్మడిగా వైఎస్సార్సీపీ కండువాలు కప్పుకున్నారు. ఆదివారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పట్ల, సీఎం జగన్ సంక్షేమ పాలన పట్ల ప్రజల్లో సంపూర్ణ విశ్వాసం ఉంద న్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యువత మాట్లాడుతూ.. సీఎం జగన్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తప్పక విజయం సాధిస్తారని వెల్లడించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అఖండ మెజారిటీతో కూడిన విజయానికి మేమంతా సిద్ధం అని స్పష్టం చేశారు. భావితరాలకు సీఎం జగన్మోహన్ రెడ్డి బంగారు బాటలు వేశారని కొనియాడారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కనుక, నాడు - నేడు పథకాలతో విద్యా ప్రదాతగా అవతరించారని ప్రశంసించారు. టీడీపీని వీడి వైఎస్ఆర్సీపీలో చేరిన వారిలో దివాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, వీరేంద్ర, రాజేష్, గురు ప్రసాద్, కిషోర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు వైసీఆర్ , గంగరాజు,బాబు రెడ్డి, కిషోర్,ప్రకాష్ ,రామ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.





## మోహిత్ కు ఒక్క అవకాశం ఇవ్వండి..

**- మీతోనే మీమోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** గత పదేళ్లు ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని చంద్రగిరి ప్రజలు ఆదరించారు.. ఆయన కూడా ప్రజలు ఇచ్చిన అధికారాన్ని భయంతో ఎవ్వరికీ హాని తలపెట్టకుండా అందరికీ మంచి చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికీ అండగా నిలిచారు. ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ ముందుకు వచ్చారు. ఆ తండ్రికి తగ్గ తనయునిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మీ అందరికీ సేవ చేయడానికి ముందుకు వచ్చాడు.. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం మోహిత్‌కు ఇవ్వండి.. మీ అందరి చేత శభాష్ అనిపించుకునేలా పనిచేస్తాడు.. అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తాడు.." అంటూ చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేశారు." చంద్రగిరి మండలం కొటాల పంచాయతీలో "మీతోనే మీ మోహిత్" కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొటాల, కొటాల దళితవాడ, అరుందతీవాడ గ్రామాలలో తన సోదరి చెవిరెడ్డి మంజులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ దేవతలకు పూజ చేసిన ఆమె తన బిడ్డకు ప్రజల ఆశీస్సులతో పాటు ప్రజల దీవెనలు కలిగేలా చూడాలని ప్రార్థించారు. ఆ తర్వాత ప్రతి ఇంటికీ వెళ్లి తన బిడ్డ మోహిత్ రెడ్డిని గెలిపించాలని కర పత్రాలు అందిస్తూ అభ్యర్థించారు. చెవిరెడ్డి చేసిన సాయం, జగనన్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన వారంతా మోహిత్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామంలోని మహిళలు స్వచ్ఛందంగా ఆమె వెంట నడుస్తూ మోహిత్ రెడ్డి విజయానికి తమ మద్దతు తెలియజేశారు. కులం, మతం, పార్టీ అన్న తేడాలు లేకుండా అందరికీ మంచి చేసిన చెవిరెడ్డి బిడ్డను తమ కుటుంబ సభ్యునిగా భావించి తప్పకుండా గెలిపిస్తామని మాట ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తమ గ్రామంలో అభివృద్ధి పనులు, సంక్షేమం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డి తప్పక విజయం సాధిస్తారని, అందుకు తమవంతు బాధ్యతగా తాము కూడా ప్రచారంలో పాల్గొంటామని కొంత మంది యువకులు చెవిరెడ్డి లక్ష్మీ వెంట నడవడం విశేషం. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పలమనేరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల నందు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈకార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ యుగంధర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్లికార్జున రెడ్డిలు పాల్గొని ఇక్కడి విద్యార్థినిలకు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాలసిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్ ,అధ్యాపకులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్పిటల్ వద్ద చోరీలకు పాల్పడే పాత నేరస్థుడు అరెస్టు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతి నగర పరిధిలోని స్విమ్స్, రమాదేవి హాస్పిటల్స్ వద్ద పేషంట్ల నుండి నగదు, ఆభరణాలను దోచుకునే కరుడుగట్టిన పాత నేరస్తుడుని పోలీసులు అరెస్టు చేశారు. వెస్ట్ పోలీస్ స్టేషన్ సిఐ జయ నాయక్ తెలిపిన వివరాల మేరకు తిరుపతి నగర పరిధిలోని సంజీవయ్య నగర్ కు చెందిన దేవా మహేష్ (41) అనే వ్యక్తి పాత నేరస్తుడని, గతంలో కూడా నేరాలకు పాల్పడినట్టుగా నిర్ధారణ అయింది అన్నారు. ఆదివారం చెర్లోపల్లి వద్ద నింది తుడు దేవాను గుర్తించి అరెస్టు చేశామన్నారు. అతని వద్ద 129 గ్రాముల బంగారం, స్మార్ట్ ఫోన్, 6 లక్షల 44 వేల 500 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. కేసులో ప్రతిభ చూపిన పోలీసులను ఎస్పీ అభినందించి రివార్డు ప్రకటించారు.



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**- 11 మసీదుల్లో 5 వేల మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటులి**
**- ముఖ్య అతిథిగా హాజరైన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో ఉన్న మసీదుల్లో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు. అనంతరం ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఫలహారాన్ని అందించి రోజ విడిపించారు. అంతకుముందు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని షాల్, టోపీతో ముస్లిం మత పెద్దలు సత్కరించారు. రాష్ట్రంలో హిందూ ముస్లింలు భాయి భాయిగా కొనసాగుతున్నట్లు తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అన్ని మతాలకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించారని వివరించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం జగనన్నను, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆదరించి ఆశీర్వదించాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు. ఈ ఇఫ్తార్ విందు మండలంలోని 11 మసీదుల్లో ఏర్పాటు చేశారు. దాదాపు 5 వేల మంది ముస్లింలు పాల్గొన్నారు. ఇఫ్తార్ విందుకు హాజరైన చిన్నారులను ముద్దు చేశారు. పెద్దలకు వినమ్రంగా నమస్కరిస్తూ, ఆప్యాయంగా పలకరించారు. ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మండల జేసీఎస్ కన్వీనర్ కదీర్ అహ్మద్, షాదిక్ అలీఖాన్, షాబాద్ ఖాన్, డివిజన్ అధ్యక్షులు అక్బర్ ఖాన్, ఇర్శాద్, బావాజీ, షాజహాన్, వైఎస్సార్సీపీ నాయకులు కొండారెడ్డి, రవి రెడ్డి, సర్పంచ్ భూపాల్, మనోహర, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మురళీధర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

**డాక్టర్ రేవంత్ చక్రవర్తి..**

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని గూడూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి కోరారు. ఆదివారం గూడూరు పట్టణంలోని 9వ వార్డులో వైసీపీ జిల్లా కార్యదర్శి అన్నం మురళి గౌడ్



ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని రేవంత్ చక్రవర్తి నిర్వహించారు. ఈ ప్రచారంలో రేవంత్ చక్రవర్తి కి మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలోని ప్రతి గడపకు పరిచయం ఉన్న వ్యక్తి మురళీధర్ అని ఆయనను మీ ఇంటి బిడ్డగా అధరించి గెలిపించాలని అభ్యర్థించారు. వైసిపి పట్టణాధ్యక్షులు బోమిడి శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించి అందరి హృదయాల్లో చిరస్థాయిగా ఉన్నారన్నారు. గూడూరు నియోజక వర్గ ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న మురళి అన్న మనందరిలో ఒక్కరని ఏ ఇంటికి వెళ్ళినా అందరినీ ఆప్యాయంగా పిలిచే వ్యక్తి అని ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకుని ముఖ్యమంత్రికి కానుకగా అందిద్దామన్నారు. వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి అందించి అవ్వ తాతలను మీ మనవడు మురళీధర్ ను గెలిపించాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కన్వీనర్ రాఘవరెడ్డి, వైసీపీ నాయుకులు గోపి యాదవ్,బొడ్డు జయరామయ్య, సురేష్ రెడ్డి, అల్తాఫ్, భాస్కర్ గౌడ్, హర్షవర్ధన్, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్చకులు, పురోహితులకు స్వయంపాకం వితరణ

**వాకాడు, మేజర్‌న్యూస్:** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని బాలిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీ సీతారామ ధార్మిక సేవాసంస్థ ఆధ్వర్యంలో 55 మంది అర్చక, పురోహిత దంపతులకు ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి,హైమావతమ్మ దంపతులు వారి కుటుంబ సభ్యులు మధుకిరణ్ రెడ్డి,లావణ్య,లోకేష్ కుమార్ రెడ్డి,మాలతి,సుచరిత్ రెడ్డి ల ఆర్థిక సౌజన్యంతో సుమారుగా రెండు లక్షల రూపాయల విలువ చేసే ఫలసరుకులు, కూరగాయలు, సంభావనను ఆలయ ధర్మకర్త కొడవలూరు దామోదరరెడ్డి, సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొడవలూరు దామోదరరెడ్డి మాట్లాడుతూ హైందవ ధర్మంలో ప్రధానమైనటువంటి ఆలయ వ్యవస్థ మరియు శుభ,అశుభ కార్యక్రమాలను నిర్వహించే ఆర్థికంగా వెనుకబడిన అర్చకులు, పురోహితులకు వెన్నుదన్నుగా ఉండాలని వారికి సాయం చేయాలనే సదుద్దేశంతో రామిరెడ్డి వెంకటరామిరెడ్డి



కుటుంబ సభ్యులు గత సంవత్సరం నుండి ప్రారంభించిన బ్రాహ్మణ సేవా కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా రెండు లక్షల రూపాయలను వెచ్చించి తమ దేవాలయంలో జరుపుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని,ఈ సంధర్భంగా దాతలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సంస్థ ప్రతినిధి, ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంతబాబు మాట్లాడుతూ నిలకడ లేని ఆదాయంతో,అల్పాదాయ వర్గాలలో ప్రధానంగా ఉండే అర్చకులు,పురోహితులకు అవకాశం ఉన్న ప్రతి సందర్భంలోనూ ఆర్థికంగా సహాయ, సహకారాలను అందిస్తూ ఫలసరుకులను,కూరగాయలను,సంభావనను అందజేసిన రామిరెడ్డి వెంకటరామిరెడ్డి,మధు కిరణ్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ,అర్చకులు,పురోహితులు తరపున మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నామన్నారు. ఇటువంటి సత్కార్యాలు మరెన్నో చేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అర్చక,పురోహిత కుటుంబాలకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి దీవి వంశీప్రియ, జ్యోతి, అనురాధ, ఏపీ బ్రాహ్మిణ్ క్రెడిట్ సొసైటీ మేనేజర్ శ్రీనివాసులు, హేమంత్, శేషాద్రి, నరేష్, సుబ్రహ్మణ్యం, శేషు స్వామి,సుధీర్ స్వామి, శివశంకర్, పవన్, శివ, కార్తీక్, రూపేష్, సాయిబాబు, చలపతి, ఆనందమోహన్ కుమార్, రాజా, తదితరులు పాల్గొన్నారు.